THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

# ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
(గ్రంథకర్త)
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 226 FOUNDER : DESOLHARAKA K. NAGESWARA RAO. సోమవారం 19-11-1951 వెల 1 అణా. హోల్‌సేల్ 0-1-2.

# పశ్చిమరాజ్యాల అస్త్రసన్యాసప్రతిపాదనకే సమితిచర్చలో తొలిస్థానం

## డిసెంబర్ నెలలో కొరియా యుద్ధం నిలిచే అవకాశం

### యుద్ధరంగ సరిహద్దుకు మిత్రప్రతినిధుల సమ్మతి: నెలలో పూర్తి ఒప్పందం కుదరాలని పరితపించు

పాక్‌ముంజాన్, నవం 17 30 రోజులలో యుద్ధ విరమణపై పూర్తి ఒప్పందం కుదిరే పక్షంలో ప్రస్తుత యుద్ధ రంగాన్నే హద్దుగా గుర్తించటానికి మిత్రరాజ్య ప్రతినిధులు నేడు అంగీకరించారు.

మిత్ర ప్రతినిధులు ప్రతిపాదించిన షరతులకు కమ్యూనిస్టులు అంగీకరించేటయితే డిసెంబర్ నెల మధ్యభాగం నాటికి కొరియా యుద్ధం పూర్తికావచ్చును. కనీసం యుద్ధ విరమణహద్దును నిర్ణయించటానికి గడువు అయినా ఏర్పాటు కావచ్చును.

ప్రస్తుతి పరిస్థితుల్లో తాత్కాలికంగా నయినా యుద్ధ విరమణహద్దును గుర్తించటానికి మిత్ర ప్రతినిధులు ఇంతకుముందు నిరాకరించారు. అది ఆచరణలో శీఘ్రగతి యుద్ధ విరమణ అవుతుందని వారు ఆక్షేపించి ఉన్నారు.

యుద్ధ విరమణను సాధించే నిమిత్తం మిత్రరాజ్య ప్రతినిధులు ఈ కింది అంశాలను ప్రతిపాదించారు.

(1) యుద్ధ విరమణ ఒప్పందం కుదిరే వరకూ యుద్ధ చర్యలు సాగుతునే ఉండాలి (2) ప్రస్తుతం యుద్ధ రంగంగా ఉన్న రేఖ సరిహద్దు రేఖగా ఉండి, దానికి ఉత్తరాన కిలోమీటర్లు (దాదాపు పదిఫర్లాంగులు దక్షిణాన 2 కిలో మీటర్లు ప్రాంతం తటస్థప్రాంతంగా ఉండాలి. (3) యుద్ధ విరమణ, తటస్థప్రాంతాల నిర్ణయం జరిగిన 30 రోజుల్లో చేయబడే పూర్తి యుద్ధవిరమణ ఒప్పందంలో చేర్చబడుతుంది. (4) 30 రోజుల్లో అటువంటి ఒప్పందం కుదరకపోతే, ఉభయప్రతినిధులూ కలిసి కొత్త యుద్ధవిరమణ రేఖనూ, తటస్థప్రాంతాన్నీ నిర్ణయించుకోవాలి.

ప్రస్తుతం యుద్ధం ఈ విధంగా ఉన్నది—కొరియా తూర్పు తీరాన 38 వ అక్షాంశరేఖకు దాదాపు 30 మైళ్లు ఉత్తరంగా ఉన్న సముద్ర తీరపట్టణం కొంగ్ స్యాంగ్ నుంచి పడమరగా బయలుదేరి, కొంతిదూరంలో అక్షాంశ రేఖకు కొంతిదగ్గరగా వచ్చి, మధ్య కొరియాలోని కుహ్వాన్-చోర్వాన్ ప్రాంతానికి ఉత్తరంగా వెళ్ళి, అక్కడినుంచి దక్షిణంగా దిగి సంప్రదింపులు జరుగుతున్న పాక్‌ముంజాన్,

2 వ పేజీ చూడుడు

### బెంగుళూర్‌కు 50 కిలోవాట్ల రేడియో స్టేషన్

బెంగుళూరు, నవంబరు 17: పంచవర్ష ప్రణాళికలో భాగంగా బెంగుళూరునందు 50 కిలోవాట్ల రేడియో బ్రాడ్‌కాస్టింగు స్టేషన్ కొరకు నెలకొల్పడానికి ప్రభుత్వం వారాలోచిస్తున్నట్లు రేడియో, సమాచారాల మంత్రి ఆర్. ఆర్. దివాకర్‌గారు నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

### కాశ్మీర్ సమస్య: గ్రాహంరావ్ చర్చలు

#### పారిస్‌లో సంభాషణలు

పారిస్, నవంబరు 17: కాశ్మీరు వ్యవహారములో భారత ప్రభుత్వానికి పాకిస్తాను ప్రభుత్వానికి మధ్యవర్తిగా అయిక్యరాజ్య సమితిచే నియమింపబడిన డా. గ్రాహంగారితో సమితి సభలోని భారత ప్రతినిధివర్గ నాయకుడు బి. ఎన్. రావుగారు నేడొక గంటసేపు సంభాషించారు. బి. ఎన. రావుగారి వెంట ఆయన సహోద్యోగియైన తమయోగారు కూడా ఉన్నారు. బి. యన్. రావుగారు తిరిగి మంగళవారం నాడు, మరొకసారి గ్రాహంతోమాట్లాడుతారు. మేజరు జనరలు తిమ్మయ్యగారు రేపు పారిస్‌కు వస్తారు. కాశ్మీరు వ్యవహారంలో సైనిక సంబంధమైన విషయములను వివరించుటకై వీరువచ్చుచున్నారు. ఈ కాశ్మీర్ వ్యవహార సంభాషణలయందు భారతి ప్రతినిధియును పాకిస్తాను ప్రతినిధియును కలిసికొని మాట్లాడుటవల్ల ప్రయోజనం ఉన్నదని వారికి తోచినట్లయితే వారు ఉభయులు కలిసికొని ఒకపారి ముఖాముఖి మాట్లాడుతారు చూస్తాము.

అమెరికా విదేశాంగ కార్యదర్శి యగు డీన్‌అచిసన్‌గారు పాకిస్తాను విదేశాంగ మంత్రియగు జఫ్రుల్లాఖాన్ గంటసేపు నేటిరాత్రి మాట్లాడిరి. ముఖ్యంగా ముఖ్యప్రాధ్య వ్యవహార సమస్యలను చర్చించారు.

## రాజకీయ సంఘ నిర్ణయం

### రష్యన్ 'శాంతి' పథకం ఎజెండాలో 5-వ అంశం

పారిస్, నవంబరు 17: ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘం నేడు మొదటి పర్యాయం సమావేశమై, పశ్చిమ రాజ్యాలు ప్రతిపాదించిన నిరాయుధీకరణ పథకంపై మొదట చర్చించడానికి, సోవియెట్ యూనియన్ చేసిన శాంతి ప్రతిపాదనలను ఎజెండాలో అయిదవ అంశంగా చేర్చుకొనడానికి నిశ్చయించినది. ఈ నిర్ణయానికి అనుకూలంగా 45 ఓట్లు, ప్రతికూలంగా 5 ఓట్లు వచ్చినవి.

సోవియెట్ యూనియన్, బర్మా, ఇండోనీషియా మరి రెండుదేశాలు తటస్థంగా ఉన్నవి.

పశ్చిమరాజ్యాల పథకం తిరువాతి రెండవ అంశంగా సోవియెట్ ప్రతిపాదనల పైచర్చించాలంటూ సోవియట్ ప్రతినిధి జాకోబ్ చేసిన సూచనను రాజకీయసంఘం నిరాకరించింది. సోవియెట్ ప్రతిపాదనలలో కొత్త ఏమీ లేని కారణంచేత వాటిని రెండవ అంశంగా అంగీకరించడానికి వీలులేదని అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఏచిసన్ చెప్పారు.

బ్రాజిల్ ప్రతినిధి ప్రతిపాదించిన ఎజెండాను రాజకీయసంఘం ఆమోదించినది. ఆ ఎజెండాలోని అంశాలు ఈ క్రింద సూచించిన వరుసలో ఉన్నవి:—

(1) పశ్చిమరాజ్యాల నిరాయుధీకరణపథకం. (2) పరమాణుశక్తి సంఘ నివేదిక. (3) కొరియా సమిష్టిచర్యల సంఘనివేదిక, (4) సోవియెట్ శాంతి పథకం, (5) కొత్త సభ్యులను చేర్చుకొనడము, (6) రష్యాపై చైనా ఫిర్యాదు.

సోవియెట్ శాంతి పథకాన్ని రెండవ అంశంగా చేర్చుకోవాలని సూచిస్తూ సోవియెట్ ప్రతినిధి ప్రవేశపెట్టినతీర్మానానికి అనుకూలంగా ఓటు చేసిన కమ్యూనిస్టేతర దేశం ఇండియా ఒక్కటే.

#### కొమన్వెల్తురాజ్యాల చర్చలు

ఏడు కొమన్వెల్తురాజ్యాల ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై జనరల్ అసెంబ్లీ పరిశీలిస్తున్న వివిధ సమస్యలపై చర్చించారు. వాటిలో పశ్చిమరాజ్యాల నిరాయుధీకరణ పథకం, జర్మన్ ఎన్నికలు, ధర్మకర్తృత్వ సంఘంలో ఇటలీకి సభ్యత్వం కూడా ఉన్నవి. ఇకముందు వారం వారం సమావేశం జరపడానికి కూడా కొమన్వెల్తురాజ్యాల ప్రతినిధులు నిశ్చయించారు.

#### మాలిక్ ప్రకటన

పారిసు, నవంబరు 17: ఐక్యరాజ్యసమితియందు రష్యా ప్రతినిధియైన యాకూబు మాలిక్‌గారు యునైటెడ్ ప్రెస్ విలేఖరితో యిలా అన్నారు: సమితిలో నున్న భారత ప్రతినిధివర్గంతో మాకుగల వ్యవహారసంబంధములు చాలా స్నేహభావంతో ఉంటున్నాయి.

సమితి మహాసభలో చర్చించవలసిన విషయముల వరుసక్రమమును గూర్చి సమితియొక్క రాజకీయ వ్యవహార కమిటి సమావేశంలో చర్చ జరిగినప్పుడు రష్యా ప్రతిపాదించిన తీర్మానానికి భారతి ప్రతినిధి అనుకూలంగా వోటుయిచ్చెను. కాని, ఆ తీర్మానం ఓడిపోయింది. 38 మంది ప్రతికూలంగు 6 గురు అనుకూలంగు. తీర్మానానికి అనుకూలంగా వోటుయిచ్చిన రాజ్యాలలో కమ్యూనిస్టు రాజ్యం కానివలె వంటిది భారతదేశం ఒకటే.

### ఆంగ్లో-ఇరాకీ ఒప్పందం సవరణ

#### సయ్యద్ సంప్రదింపులు

లండను, నవంబరు 17: 1930 సంవత్సరపు ఆంగ్లో-ఇరాకీ ఒప్పందాన్ని సవరించే విషయమై బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెన్‌తో సంప్రదించే నిమిత్తం ఇరాక్ ప్రధాని నూరీ సయ్యద్ పాషా నేడు ఇక్కడికి వచ్చారు. ఇరాక్ విదేశాంగ మంత్రితూడా అయిన ఈయన ప్రస్తుతం సమితి సమావేశంలో ఇరాక్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు.

[illegible] ఒప్పందపరిశీలన [illegible], రక్షణ రాజ్యాలమధ్య ప్రాధ్యాన్యతగల ప్రతిపాదనలనూ, ఆంగ్లో-ఈజిప్టు వివాదాన్నీ కూడా చర్చిస్తారని తెలుస్తున్నది.

### ఆంగ్లో-ఈజిప్షియన్ తగాదా

#### ఇరాక్ ప్రధాని నూరీ పాషా ప్రతిపాదనలు

లండన్, నవంబర్ 18: ఆంగ్లోఈజిప్షియన్ సంబంధాలు చక్కపరచడానికి గాను ప్రస్తుతం లండన్‌లో ఉన్న ఇరాక్ ప్రధాని నూరీ ఎస్. సయ్యిద్ పాషా అనే ప్రతిపాదనలు చేసినట్లు "సండేటైమ్సు" పత్రిక ప్రకటించినది.

ఆ ప్రతిపాదనలు ఇవి:-(1) సూయజ్ కాలువ ప్రాంతం నుండి బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణ (2) సూడాన్‌లో జనవాక్య నిర్ధారణ (3) మధ్యప్రాచ్యరక్షణకు అరబ్ రాజ్యాల మధ్య సైనిక సంధి. (5) అరబ్ రాజ్యాల కూటమికి పశ్చిమ దేశాల నుండి యుద్ధ పరికరాల సరఫరా. (5) యుద్ధం వచ్చే పక్షంలో అరబు రాజ్యాలు పశ్చిమ దేశాలు కలసి పోరాడుదుము. (6) అరబ్ రాజ్యాలకు పశ్చిమ దేశాలు సయిన్యాలు పంపకూడదని నిషేధించడము.

### బస్తర్‌లో ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థుల విజయం

నాగపూర్, నవంబరు 17: బస్తరు ప్రాంతానికి చెందిన ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు, ఒక స్వతంత్ర అభ్యర్థి మధ్య ప్రదేశ్ శాసనసభకు పోటీ లేకుండా ఎన్నిక అయినట్లు రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించారు. ముగ్గురూ పెద్దాయల్లు తిరగతులకు చెందినవారే. వారి పేర్లు — రాజ్మణ్, రామేశ్వర్ అర్జున్ (కాంగ్రెస్), హిరానాథ్ షా (కాంగ్రెస్).

### హైదరాబాదు నాణెములు; నోట్లు

సికిందరాబాదు, నవంబరు 17: హైదరాబాదులోనూ, తదితర పార్టు-బి రాష్ట్రాలలోనూ 1951 ఏప్రిల్ 1-వ తేదీనాటికి చలామణిలో ఉండిన వివిధ నాణెములూ నోట్లూ 1953 మార్చి 31 దాకా నిర్బంధంగా చెల్లుతూ వుంటాయనీ, ఆ తేదీ తర్వాత వాటిని చలామణినుంచి పూర్తిగా తీసివేస్తారనీ భారత ప్రభుత్వపు ఆర్థిక మంత్రివర్గంవారు ఆదేశించారు.

## పర్షియా నూనె సమస్య: పరిష్కారానికి చర్చిల్ విముఖత

### ఉపప్రధాని డా॥ హుస్సేన్ ఫతేమీ ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 17: "పర్షియాతో ఏర్పడిన నూనెతగాదాను సత్వరమే పరిష్కరించుకోవాలని బ్రిటిష్ ప్రధాని చర్చిల్ కోరడం లేదు. ఈ తగాదా ఫలితంగా ఏర్పడే ఆర్థిక చిక్కులను ఎదుర్కొనే శక్తి బ్రిటన్‌కన్న ఎక్కువగానే పర్షియాకు ఉన్నది." అని పర్షియా ఉప ప్రధాని డాక్టర్ హుస్సేన్ ఫాతెమీ నేడిక్కడ ప్రకటించారు.

ప్రస్తుతం వాషింగ్టన్‌లో ఉన్న పర్షియా ప్రధాని డాక్టర్ మొసాదిక్, హుస్సేన్ ఫాతెమీ ప్రభృతులు రేపు రాత్రి ఇక్కడినుండి కెయిరోకు బయలుదేరనున్నారు. పత్రికా విలేఖరులతో గోష్ఠిలో డాక్టర్ ఫాతెమీ ఇంకా ఇలా చెప్పారు:—

"ఇటీవల బ్రిటిష్‌ఎన్నికలలో ఓటమి చెందిన కార్మికపక్షం కన్సర్వేటివ్‌ల కన్న ఎక్కువగా ఈ తగాదా పరిష్కారంపట్ల సానుభూతి కలిగిఉండేది. స్నేహభావంతో ఈ వివాదం పరిష్కరించుకోవాలనే పర్షియా కోరుచున్నది. మా కెయిరో ప్రయాణానికి ఆంగ్లో ఈజిప్షియన్ వివాదానికి ఎట్టి సంబంధము లేదు. లోగడ బ్రిటిష్ నూనె సంస్థ ఉత్పత్తి చేస్తూఉండిన నూనెలో మూడవ వంతును పర్షియా ఇతరదేశాలకు సరఫరాచేయగలదు. కాని నూనె విక్రయానికి రాజకీయంగా ఎన్నో అడ్డంకులు కల్పించబడినవి. పర్షియాతో తగాదా పరిష్కరించుకోవడం కొరకు బ్రిటిషు పార్లమెంట్యం పునరుద్ధరించడమే చర్చిల్ ప్రభుత్వలక్ష్యం.

#### అమెరికానుండి నూనె సరఫరా

బాస్రా, నవంబరు 17: అమెరికన్ నూనె రవాణాసాక "స్టీల్ ఆర్గోసీ" అమెరికానుండి 1750 టన్నుల బ్యూటిలిటింగ్ ఆయిల్, 145 ట. గ్రీజు తీసుకుని ఖురమ్‌షహర్ రేవు చేరుకుని, వాటిని పర్షియా జాతీయ నూనెసంస్థకు అందచేసి, తిరిగి ఈరోజున అక్కడినుండి బయలుదేరినది.

#### బ్యూడే పార్టీసభ్యుల అరెస్టులు

టెహరాన్, నవంబరు 17: పర్షియన్ పోలీసులు గతరాత్రి టెహరాన్‌లో ఒక విధిలో రహస్యంగా ఉన్న ట్యూడేపార్టీ ప్రెస్‌పై దాడిచేసి, ఇరువురు పనివారిని అరెస్టు చేశారు. అప్రెస్ మేనేజరు పారిపోయాడు. షిరాజ్ నుండి ఇస్పాహాన్‌కు ప్రయాణం చేస్తున్న మరొక ట్యూడేపార్టీ నాయకుడు పోలీసులు అరెస్టుచేశారు.

అబాడాన్ రిఫైనరీలో కొంతిభాగం ఇటీవల తిరిగి పనిచేయడం ప్రారంభించినది. ఆ కర్మాగారంలో నవంబరు 2 నుండి 12 వ తేదీవరకు మొత్తం 2,56,96,000 గాలన్ల క్రూడ్ ఆయిల్ తయారు చేయబడినట్లు ఇక్కడి పర్షియన్ జాతీయ నూనెసంస్థ అధికారులు ప్రకటించారు. అదే కాలంలో 5,37,000 గాలన్ల పెట్రోల్ కూడా రిఫైన్ చేయబడినది.

#### కువాయిట్ నూనెగనులు

లండను, నవంబరు 17: పర్షియాకు వెలుపల ఆంగ్లో-ఇరానియన్ నూనె సంస్థకు చెందిన గనులలో ఎక్కువ నూనె ఉత్పత్తి చేయడానికి రిఫైన్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆ సంస్థ గతరాత్రి ప్రకటించినది. కువాయిట్‌లోని నూనెగనులలో ఆంగ్లో-ఇరానియన్ సంస్థకు, అమెరికన్ గల్ఫ్ ఆయిల్ సంస్థకు తెరిచగవాటాలు ఉన్నవి. అక్కడి ప్రస్తుతం సాలుకు 4 కోట్లటన్నుల నూనెఉత్పత్తి చేయబడుతున్నది.

## 'ఆహార స్వయంసమృద్ధికి నిర్దిష్ట కాలపరిమితి అవసరం'

### ప్రార్థన సభలో వినోబాభావే ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 17: "ఒక నిర్దిష్ట కాలపరిమితిలోగా భారతదేశము ఆహారధాన్యం విషయములో స్వయంసమృద్ధము కావలెను. అందుకొరకై భారత ప్రభుత్వమున్ను ప్రజలున్ను కలిసి దీక్షగా పట్టుదలగా కృషి చెయ్యాలి," అని ఆచార్య వినోబాభావే నేటి సాయంకాలము ఢిల్లీలో ప్రార్థనానంతరము ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

నేడుదయము కాంగ్రెసు ప్రచారకుల సమావేశములో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు. మద్రాసు రాష్ట్రంలోను, బొంబాయి రాష్ట్రంలోను మద్యపాన నిషేధమును చాలా మెల్లగా అమలు పరచుచున్నందుకు చింతించుచున్నాను. ఇదివరకు కల్లు దుకాణములవద్ద కాంగ్రెసు ప్రచారకులు ఎంతో పట్టుదలగా పికెటింగు చేసియుండిరో ఇప్పుడుకూడా అంతపట్టుదలగా మద్యనిషేధమును ఈరెండు రాష్ట్రములలో అమలుపరచవలెను. అలా పట్టుదలతో చేస్తే మద్యనిషేధం జయప్రదం అవుతుంది. కాని, యీమద్యనిషేధ ఉద్యమమును పోలీసు అధికారులకు ఒప్పజెప్పినారు. కాని యీ ఉద్యమమును పోలీసు అధికార్ల చేతులలో ఒప్పగించుట నేను హర్షింపను.

### ట్రీస్టీ విభజన

#### పశ్చిమరాజ్యాలకు సోవియట్ ఆక్షేపణ

లండన్, నవంబరు 18: ట్రిస్టీనగరపు స్వతంత్ర ప్రాంతాన్ని ఇటలీ, యుగోస్లావియాల మధ్య విభజించటానికి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు అనుసరిస్తున్న విధానాన్ని సోవియట్ యూనియన్ నేడు ఆక్షేపించింది.

మాస్కోలోని పశ్చిమ రాజ్యాల రాయబారులకు సోవియట్ ఉపవిదేశాంగ మంత్రి గ్రోమికో ఈ ఆక్షేపణను అందజేసినట్లు టాస్ వార్తాసంస్థ నేడు తెలియజేసింది.

నిన్నరాత్రి సోవియట్ ప్రభుత్వం తమ ప్రతినిధులకు మాస్కోలో అందజేసిన సందేశం ట్రిస్టీని గురించేనని వాషింగ్‌టన్‌లో వెల్లడించబడినది.

### నగరంలో డిపాజిట్ చెల్లించే పద్ధతి

మదరాసు, నవంబర్ 17: ప్రజాప్రాతినిధ్య చట్టం కక్షక్ 84 క్రింద నగర నియోజక వర్గాల్లోని అభ్యర్థులు డిపాజిటు మొత్తమును నామినేషన్ పత్రంతోకూడ నగదుగా రిటర్నింగ్ ఆఫీసరుకు చెల్లించవచ్చును లేదా సదరు మొత్తమును రిజర్వు బ్యాంకులో గాని, ఫస్టులైన్ బీచ్‌లోని మదరాసు తాలూకా సబ్ ట్రజరీలోగాని చెల్లించి రశీదును నామినేషన్ పత్రంతో కూడా దాఖలు చేయవచ్చును అని ప్రభుత్వంవారు నేడొక ప్రకటన చేశారు.

## ఉండవల్లి కొలనుకొండ ఇరిగేషన్ స్కీముకు శంకుస్థాపన

(స్వకీయ విలేఖరి)

మంగళగిరి, నవంబరు 16: కృష్ణా నది సమీపమునగల ఉండవల్లివద్ద ఉండవల్లి, తాడేపల్లి, కొలనుకొండ, యిరిగేషన్ సంస్థింగస్కీము శంకుస్థాపన మహోత్సవము బి. డబ్లియు. సి. సూపరింటెండెంటింగు ఇంజనీయరు శ్రీ పేపా కృష్ణమూర్తిగారిచే నేడోక్తముగా జరుపబడినది. ఈ మహోత్సవమునకు ఎలక్ట్రికల్ ఇంజనీయరు శ్రీ పి. వెంకటరామయ్య, ఎక్జిక్యూటివు ఇంజనీరు శ్రీ యం. సుబ్బారావు, జనాబ్ యం. అమీరుబాబాయి అసిస్టెంటు ఇంజనీరుగారు శ్రీ వి. వి. రాఘవయ్య డిప్యూటీ తహశీల్దారు మరి కొంతమంది రెవన్యూ అధికారులు బి. డబ్లియు. సి. ఆఫీసర్లు రుట్టు ప్రక్కల గ్రామములనుంచి చాలామంది రైతులు వచ్చారు. యీ స్కీముకు రూ. 87600/-లు ప్రభుత్వమువారు మంజూరు చేసినట్లు రైతులు యాకరము వకటికి రు. 50/-లు చెల్లించవలసినట్లు 1456 యాకరములు భూమి యీ స్కీముక్రింద పారు అనని మొదటినుంచి యీ స్కీమును గూర్చి చేసిన ప్రయత్నములు వివరిస్తూ శ్రీ బి. కృష్ణశాస్త్రిగారు చెప్పారు.

శ్రీ పి. వంకటరామయ్యగారి అధ్యక్షతను సమావేశము జరిగినది. శ్రీ పోలిమ్మకంటి విశ్వనాథశాస్త్రి, బుర్రముక్కు బోతుకెడ్డిగారు యీ స్కీముపల్ల కలుగు లాభములు గూర్చి చెప్పగా 1952 ఆఖరువరకు యీ స్కీము పూర్తిచేసి రైతులకు భూములకు నీరు సప్లయిచేసి అధిక పంటలకు అధికారులు తోడ్పడి పనియు నని అన్నారు.

శ్రీ పేపా కృష్ణమూర్తిగారు రయితులు కోర్కెలకు జవాబు చెప్పగా పని వంటనే ప్రారంభించుమనియు, రైతులు చెల్లించవలసిన పెట్టు పంటనే చెల్లించుట ధర్మమని, ప్రభుత్వమువారు వారి ధర్మమును వారు నిర్వహింతురని యీ స్కీముపల్ల 1456 ఎకరములు భూమిపారుకువచ్చి అధికధాన్యం లభించునని యింగువల్ల రైతులు తిండిలేనివారికి తిండికొరతి తీర్చవచ్చునని, ఇతరులూ ఇదేమాటా కొంతి తెల్పగా చెప్పారు. అల్పాహారవిందు జరిగింది. గ్రామ పెద్దలూ తీయబడెను. శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతనులతో సభ ముగింపు కావబడెను.

### ఫిలిప్పీన్ ఎన్నికలు

మనిలా, నవంబర్ 17: నవంబర్ 12 నుంచి 16 వరకూ జరిగిన ఫిలిప్పీన్ ఎన్నికల్లో జాతీయపక్షం ప్రభుత్వ పక్షమయిన లిబరల్ పక్షాన్ని ఓడించి తీరగలుగుతుందని పత్రికలు, పరిశీలకులు అంతా చెప్పుతున్నారు. సెనెట్‌లో జాతీయపక్షంవారే పైచేయిగా ఉన్నది. రాష్ట్ర గవర్నర్ల పదవులు 45 లోనూ జాతీయపక్షానికి 24 స్థానాలు వచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

ఈ ఎన్నికల సందర్భంలో జరిగిన సంఘర్షణల్లో 237 మంది మరణించినట్లు, 64 మంది గాయపడ్డట్లూ, 68 మంది అపహరించబడ్డట్లూ రక్షణశాఖ ప్రకటించింది.

## సూయజ్ పరిస్థితి

ఫయీద్, నవంబరు 17: బ్రిటిష్ సైనికులు ఈ రోజున ఇస్మాయిలియాలో ఒక దుకాణంలో చొరబడి మంచంపై కుండుకొనిఉన్న ఒక ఈజిప్షియన్‌ను బయటికి ఈడ్చుకొనివచ్చి అరెస్టుచేశారు. ఒక బ్రిటిష్ సైనికుని కెదరించి అతనివద్దనున్న తుపాకి లాక్కొనడానికి ఆ ఈజిప్షియన్, మరొకడు ప్రయత్నించారట.

పెర్ఎల్ కబీర్‌వద్ద ఒక బ్రిటిష్ సైనిక శిబిరంపై ఇరువురు ఈజిప్షియులు తుపాకులు కాల్చారు.

నిన్న పోర్ట్ సయీద్‌లో అరబ్‌లు నివసించే ప్రాంతంలో ప్రవేశించి ఆత్యాచారాలు జరిపిన బ్రిటిషు సైనికులను బ్రిటిష్ అధికారులు అరెస్టు చేశారు. వారిని అరెస్టు చేయడానికి పంపబడిన సైన్యదళం అక్కడి ఈజిప్షియనులపై తుపాకులు కాల్చినది. ఆ తుపాకి కాల్పుల ఫలితంగా ఒక ఈజిప్షియన్ హతుడైనాడు. మరి ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలినవి. నేటిరాత్రి ఇస్మాయిలియాలో ఈజిప్షియన్ పోలీసులకు, బ్రిటిష్ సైనికులకు సంఘర్షణ జరిగినది.

#### ఈజిప్టుకు స్పెయిన్, ఆస్ట్రియా, యుగోస్లావియాల తోడ్పాటు

కెయిరో, నవంబరు 17: బ్రిటనుతో ఏర్పడిన తగాదాలో ఈజిప్టువాదనను బలపరుస్తున్నట్లు ఇక్కడి స్పానిషు, ఆస్ట్రియన్, యుగోస్లావ్ రాయబారులు తెలియ పరచారని తాత్కాలిక విదేశాంగమంత్రి డాక్టర్ ఇదు హుస్. ఫరాగ్ పాషా నేడు ప్రకటించారు.

కొందరు వ్యక్తులు గతరాత్రి పోర్ట్ సయీద్‌లోని అరబ్ ప్రాంతంలో ఒక సివిలియన్ కారులో పోతూ 40 పర్యాయాలు తుపాకులు కాల్చారని ఈజిప్షియన్ పోలీసులు చెప్పారు.

కెయిరోలోని ఆస్ట్రేలియన్ మంత్రి ఈరోజున ఈజిప్టు విదేశాంగ శాఖ ఉపకార్యదర్శిని కలుసుకుని, బుధవారంనాటి ప్రదర్శనంలో ఒక ఆస్ట్రేలియన్ పత్రికా విలేఖరిపై జరిగిన అత్యాచారంపట్ల తన ఆక్షేపణ తెలియపరిచారు.

సూయజ్ కాలువ ప్రాంతంలో పనివారి కొరతి తీర్చడానికై బ్రిటిషువలస ప్రాంతాలనుండి, ముఖ్యంగా తూర్పు ఆఫ్రికానుండి 10,000 మంది పనివారు అక్కడికి పంపబడతారని తెలుస్తున్నది.

అమ్మాన్, నవంబరు 17: జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో నిన్న దాదాపు 10,000 మంది ప్రజలు ఈజిప్టు వారాంబంధపట్ల సానుభూతి ప్రదర్శిస్తూ ఊరేగింపు జరిపారు.

#### సూయజ్‌లో సైబిసైట్

పారిస్, నవంబరు 17. సూయజ్‌లో సైబిసైట్ జరిపే విషయంలో ఇక ప్రతిపాదనలు చేయవలసిన బాధ్యతి బ్రిటన్‌పై ఉన్నదని ఫ్రాన్సులోని ఈజిప్షియన్ ప్రతినిధి డాక్టర్ ముహమ్మద్ అజీజ్ నేడిక్కడ ప్రకటించారు.

"అంతివరకు ఈజిప్టు వారికి ఎట్టి సందేశము పంపరు. సూయజ్ ప్రజల నిర్ణయం ఎట్టిదైనా ఈజిప్టు దానిని పాటిస్తుంది. సూయజ్‌కు సూయజ్ కాలువ తీగాదాకు సంబంధములేదు. సూయజ్ కాలువ విషయంలో రాయబారాలు అంతిమైనవి అని కూడా ఆయన చెప్పారు.

బ్రిటిషు సైన్యాలు సూయజ్ కాలువప్రాంతం అంతటినీ ఆక్రమించుకున్నదని ఈజిప్టు విదేశాంగ మంత్రి సమితి జనరలు అసెంబ్లీలో చేసిన ప్రకటనను కెయిరోలోని బ్రిటిషు రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు నిన్న రాత్రి ఖండించారు.

మధ్యప్రాచ్య రక్షణ విషయంలో పశ్చిమరాజ్యాలు ఈజిప్టుకు చేసిన ప్రతిపాదనలు, ఇతర అరబ్ రాజ్యాలకు చేసిన ప్రతిపాదనలు భిన్నమైనదని సిరియా విదేశాంగమంత్రి ఈరోజున డమాస్కస్‌లో ప్రకటించారు.

#### పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తులో రెండు తీర్మానాలు

కరాచి, నవంబరు 17: ఈజిప్టులో నిప్రస్తుత పరిస్థితిపై చర్చించాలని కోరుతూ పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తులో నేటి ఉదయం ప్రతిపాదించబడిన రెండు వాయిదా తీర్మానాలను అధ్యక్షుడు నిరాకరించారు.

బ్రిటన్‌తో తగాదాలో ఈజిప్టుకు సంఘీభావంగా తోడ్పడవందుకు ఆతీర్మానాలు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నవి. అంతకు ముందు ప్రభుత్వం త్వరలోనే ఈజిప్టుపై పరిషత్తులో ఒక ప్రకటన చేస్తుందని పాకిస్తాన్ ప్రధాన మంత్రి ఖ్వాజా నజీముద్దీన్ చెప్పారు.

#### జోర్డాన్ తోడ్పాటుకై ఈజిప్టు ప్రయత్నం

అమ్మాన్, నవంబరు 18: బ్రిటన్‌తో పోరాటంలో జోర్డాన్ తోడ్పాటు సంపాదించే ప్రయత్నంలో రాయబారాలు జరపడానికి గాను ఈజిప్టులోని అరబ్ సంఘ ప్రతినిధివర్గం త్వరలో అమ్మాన్‌కు రానున్నట్లు గతరాత్రి ఇక్కడి ప్రకటన జరిగినది. ఆ ప్రతినిధి వర్గం. జోర్డాన్‌లో వివిధ నగరాలలో ఉన్న రాజకీయ పక్షాలతోను, సాంఘిక సంఘాలతోను సంబంధాలు ఏర్పరచుకుని, జోర్డాన్ తోడ్పాటు సంపాదించడానికి ప్రయత్నించగలదు.

#### హీరాకుడ్ ప్రాజెక్టు

న్యూఢిల్లీ, నవంబరు 17: హీరాకుడ్ ప్రాజెక్టు నిర్మాణంలో వచ్చిన [illegible] సంబంధించి చిక్కుల విషయమై మన కేంద్ర ప్రభుత్వం ఒక డిప్యుటేషన్ కమిటీని యేర్పాటు చేస్తుంది.



## నేపాల్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

### మహారాజా ప్రకటన

ఖాట్మాండూ, నవంబరు 16: నూతన నేపాలీస్ మంత్రివర్గం నేటి ఉదయం ప్రమాణం స్వీకరించి అధికారంలోనికి వచ్చింది. ప్రధాని మైత్రికాప్రసాద్ కొయిరాలాతో సహా ఈ మంత్రి వర్గం లో 12 మంది మంత్రులు గలరు.

వీరుగాక ఒక ఉపమంత్రి ఒక స్టేట్ మంత్రిగూడా వున్నారు.

మంత్రివర్గంలో 8 మంది నేపాలీ కాంగ్రెస్ పక్షంవారు తిక్కిన వల్లురు స్వతంత్రులు.

పాత మంత్రి వర్గంలోని రాణా మంత్రులందరునిర్గమించారు. కాంగ్రెస్ మంత్రులలో విశ్వేశ్వర ప్రసాద్ కొయిరాలా మాత్రము ఈ మంత్రివర్గం లో చేరలేదు.

నేపాలు రాజు ఒక ప్రాక్లేమేషను చేస్తూ మంత్రివర్గం అవలంబించాల్సిన విధానాన్ని నిర్దేశించారు.

పౌర హక్కులను సరిగా నిర్వచించి గ్యారంటీ చేయాలనీ, న్యాయస్థానాలు స్వతంత్రంగా, కార్యవర్గం వారి తోడ్పాటు లేకుండా పని చేసేటట్లు చూడాలని, యోగ్యతనుబట్టి ఉద్యోగాలివ్వాలని, రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలను సాధ్యమైనంత మట్టుకు 1952 సం॥ అంతంలోపుగా జరపడానికి యేర్పాట్లు చేయాలని, పోలీసులు, సైనికులకు శిక్షణ గరపి, పోలీసు దళాలను, సైనిక దళాలను పునర్నిర్మించాలని తిఎప్రాక్లమేషనులో రాజుగారు ప్రధాన మంత్రిని కోరుతున్నారు.

నూతన మంత్రివర్గ నిర్మాణంవల్ల నేపాలీ కాంగ్రెసు ప్రాతినిధ్యం అరు నుంచి 8 కి పెరగటమేకాక అసలు రాణాలవర్గం పూర్తిగా నిర్మూలించుటం జరిగింది. 102 సం॥ల నుంచీ అధికారం నిర్వహిస్తున్న రాణా కుటుంబాల ఇన్నాళ్లకు ప్రభుత్వంలో లేకుండాపోయినారు.

## ఆంధ్రాప్రంటు, రాష్ట్ర స్థాపక సంఘాల పొత్తు

విజయవాడ, నవంబరు 16: ఇకపై ఆంధ్రాప్రంటు ఆంధ్రరాష్ట్ర స్థాపక సంఘానికి పార్లమెంటరీ శాఖగా పని చేయగలదనిఆయ్యదేవర కాళేశ్వరరావు గారు ప్రకటించారు. వీరితో ఆమంచర్ల చలపతిరావు, గోపాలరావుగార్లు వచ్చే ఎన్నికలలో అనుసరించదగిన కార్యక్రమాన్ని చర్చించి, ఆంధ్రరాష్ట్రసమస్యనుముఖ్యసమస్యగాచేయ నిర్ణయించారు. ఆంధ్రాప్రంటుతిరిపున ఎన్నికలలో అభ్యర్థులుగా నిలువదలచుకొన్నవారు ఆంధ్రరాష్ట్రసంపాదనకు ఏవిధమైన పోరాటముకానీ, ఏర్పాటుకానీ ప్రారంభమయితే అందు పాల్గొనగలమని ప్రమాణం తీసుకోవలసివుంటుంది. ఆంధ్రరాష్ట్ర సమస్యపై ఎన్నికలలో పాల్గొనటానికి యిప్పటికే చాలామంది ఆంధ్రా ప్రంటు రాష్ట్రస్థాపనా సంఘాలకు దరఖాస్తులు చేసివున్నారు.

ఈ విషయంలో ప్రకాశంగారి వైఖరి యింకా అనిశ్చయంగా నే వున్నట్లు అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు. ఆంధ్రరాష్ట్రం విషయమై ఆచార్య కృపాలనీ అభిప్రాయమూ, తిమిళనాడు (ప్రజాపార్టీ అభిప్రాయమూ సుస్పష్టం అవటం చేతనూ, ఆంధ్ర కేసరి మద్రాసు (ప్రజాపార్టీ నాయకుడు ప్రకాశంగారి వైఖరి సందిగ్ధంగా వుండటం చేతనూ తిమిళనాడు ప్రజాపార్టీతో డ్వాటు పొందేందుకున్నూ, కృపాలనీ గారిని సంతృప్తి పరిచేందుకున్నూ ప్రకాశంగారు ఈ ఎన్నికలలో ఆంధ్రరాష్ట్రం విషయమై ఖచ్చితమైన వైఖరి అవలంబించకపోవచ్చునే అనుమానానికి తావు ఏర్పడుతున్నది.

స్వ. వి.

## రాజేన్‌బాబు నెహ్రూలకు రాష్ట్ర స్థాపకసంఘంనోటీసులు

గుంటూరు, నవంబరు 16: డిసెంబర్ 11 వ తేదీ యీ లోపుగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి యెువ్విధమైన చర్య తీసుకోబడనియెడల, ఆనాటి నుండి తాము సత్యాగ్రహంపారంభింపనిశ్చయించామని, భారత రిపబ్లిక్ అధ్యక్షునికి వర్తమానం పంపినట్లు, రాష్ట్ర స్థాపన సంఘ కార్యదర్శి డా॥ ఎ. యస్. చలపతి రావుగారు యీవేళ పత్రికా విలేఖరులతో చెప్పారు.

తాము ప్రారంభించే సత్యాగ్రహం, ధాన్యసేకరణ, కంట్రోళ్లకు సంబంధించిన శాసనాలను ఉల్లంఘించడం రూపంలో వుంటుందని, గ్రామాలలో సత్యాగ్రహదళాల ప్రదర్శనాలు జరుపబడునని, యీయన అన్నారు డా॥ రాజేంద్రప్రసాద్, పండిట్ నెహ్రూ, ఆచార్య వినోబా భావేగార్లకు, వీరు పంపిన నోటీసులలో మిగతా విషయాలతో యీ హెచ్చరిక గూడా ఉన్నది.

### కడపజిల్లా నామినేషనులు

రాజంపేట: (రా.శా) పి. పార్థసారథి (కాం)కె. హనుమంతరెడ్డి (కె. యం. పి) గుత్తా వెంకట్రామనాయుడు (స్వతంత్రి) యస్. రామచంద్రారెడ్డి, (స్వతంత్రి) పంజం నరసింహా రెడ్డి (కమ్యూనిస్టు) పోరెడ్డి గురవయ్య (కె. యం. పి.) వై. పెంకటయ్య (నిమ్నజాతి ఫెడరేషన్.)

## నామినేషన్ల స్వీకారానికి నిరాకరణ

హైదరాబాదు, నవంబరు 17. పీపిల్సు డెమొక్రటిక్ ఫ్రంటువారు సంస్థాన శాసనసభకు నిలబెట్టినకమ్యూనిసు అగ్రనాయకుడు రాజాబహదూరు గౌడుగారి నామినేషన్ కాగితాన్ని తీసుకోవడానికి ముషీరాబాదు నియోజకవర్గపు రిటర్నింగు ఆఫీసరు నిరాకరించారు. పోటర్ల జాబితాలో ఆయన పేరు లేకపోవడం కారణముట. అదే కారణంతో మెజ్జన్లీ నియోజకవర్గం నుంచి నిలువదలచుకొన్న కీ. హెచ్. రాజేశ్వరరావనే మరొక కమ్యూనిస్టు డిటిన్యూ నామినేషనునుగూడా నిరాకరించడమయింది. ముషీరాబాదు నియోజకవర్గంలోనే, మల్లికార్జునరావనే స్వతంత్ర అభ్యర్థి నామినేషనును, సదరు రావుగారి తరిపున ఒక ప్రతిపాదకుడూ, ఆమోదకుడూ రెండు నామినేషన్ పత్రాలు దాఖలుచేసినట్లు పోలీసులు అభ్యర్థి కి వరరావు శాస్త్రిగారు ఆక్షేపణ తెలిపినందున అనామతుగా ఉంచడమయింది. దీనిని గురించి సోమవారంనాడు అళుగు నిర్ణయం జరుగుతుంది. ఇలాగే ఏపో పొంతకిక ఆటంకాలు ఉండబట్టే యం. డి. గాడ్గిల్ అనే రామరాజ్య పరిషత్తు అభ్యర్థి నామినేషనునుగూడా నిరాకరించారు. ఇలాగే డి. కె. గోస్వామి (సోషలిస్టు) నామినేషనుకూడా నిరాకరించారు. ఆయన పేరుకూడా వోటర్ల జాబితాలో లేదట.

## హైద్రాబాద్ అభ్యర్థుల నామినేషన్లు

### ప్రజాప్రతినిధి సభ

#### ఖమ్మం

జి. బి. కృష్ణారెడ్డి, (కాం), రాంకిషోర్ చతుర్వేది (స్వ).

#### వరంగల్లు

కాళోజీ నారాయణరావు (కాం), కె. సోమయాజులు (సోష), పెండ్యాల రాఘవు, యస్. రామనాథన్ (పీపిల్సు డెమొక్రటిక్ ఫ్రంటు).

### కృష్ణాచార్య జోషి పోటీలేని ఎన్నిక

న్యూఢిల్లీ, నవంబరు 16: హైదరాబాదులో యాదగిరి నియోజకస్థానం నుంచి కృష్ణాచార్య జోషిగారు పార్లమెంటుకు పోటీలేకుండా ఎన్నికోబడ్డారని అక్కడి రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నికల కమిషనుకు తెలియజేశారు. జోషీగారు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేశారు.

### సవరణ

నిన్నటి హైదరాబాదు నామినేషన్లజాబితాలో వేమ్నూరుపారాగ్రాపు తర్వాత పారాగ్రాపు వరంగల్లు నియోజక వర్గానికి సంబంధించింది. పొరపాటున నియోజక వర్గం పేరు పడలేదు.

### సోషలిస్టులకు నిమ్నజాతి ఫెడరేషన్ మద్దతు

ఏలూరు దివి నియోజక విరమణ

విజయవాడ, నవంబరు 17: రాజమండ్రి నియోజకవర్గంలో శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య (సోషలిస్టు)ను, దివి నియోజకవర్గంలో శ్రీ యస్. సూర్యచంద్రరావు (సోషలిస్టు)ను ఏలూరు నియోజకవర్గంలో శ్రీ యస్. వి. రామమూర్తిని తమ పార్టీ బలపరుస్తుందని, ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఏకాంబరం తెలుపుతూన్నారు. కాంగ్రెసును ఓడించుటకు, ఆంధ్రరాష్ట్ర సాధనకు తోడ్పడే అభ్యర్థులను గెలిపించుటకు యీ మూడు నియోజకవర్గాలలో ఫెడరేషన్ తమ అభ్యర్థులను ఉపసంహరిస్తున్నది.

### ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

మదరాసు, నవంబరు 18: మద్రాస్ చాకలిపేట నియోజకవర్గం నుంచి, కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ గుంటూరు నరసింహారావును గెలిపించాలని, మనలో మనకన్ని విభేదాలున్నప్పటికీ యీ ఎన్నికలలో కాంగ్రెసును గెలిపించడం అవసరమని మద్రాసు ఆంధ్ర కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు (బి. పి. గోవిందు) చాకలిపేట ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఎన్నికల సందర్భంలో, తిలతోకలేని పార్టీల నేకం పుడుతున్నాయని, వాటి ప్రచారానికి మోసపోక, యింతవరకు కాంగ్రెసు పరిపాలనలో ప్రజలకు ఒకగుర్తిన మేళ్ళను సంస్మరించుకొని కాంగ్రెసుకే ఓటు చేయండి అని గోవిందు అన్నారు.

## 'ఎన్నికల్లో పాల్గొనను'

### టాండన్ ప్రకటన

అలహాబాద్, నవంబర్ 16: తాను ఎన్నికల్లో పాల్గొనే పనిలేదని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బాబూ పురుషోత్తం దాస్ టాండన్ నేడిక్కడ తిరిగి స్పష్టపరిచారు. మరి మీ పేరు అభ్యర్థుల జాబితాలో చేర్చబడ్డదికదా అని అడిగ్గా, అయినప్పటికీ తన అభిప్రాయం మారలేదని ఆయన అన్నారు.

మద్రాసు, నవంబర్ 18: ఈ వేళ జానపదులూలంగా గిండీ సుర్రపు పందెములు జరగవు.

మౌంట్‌బాటన్ దౌత్యం .... (54) — అలెన్ కాంబెల్ జాన్సన్

# ప్రధాని నెహ్రూ నైతికబలప్రభావం

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ, 25, డిశెంబరు, 1947, శనివారం: ఢిల్లీ లో లియాఖత్‌తో సమావేశములు విఫలం కావడంతో కాశ్మీర్ విషయమై ఏమి, ఎగుడు వెలింపు విషయమై ఏమి, పరిస్థితులు నిమ్నమోపాదాలవైపు కాశ్మీర్ యుద్ధానికి అనువైన నేలకాదని మౌంట్‌బాటన్ అన్నమాట అక్షరాలా నిజాలై పరిణమించాయి. 1989 లో ఫిన్‌లాండులో రష్యా బలాలు ఎదిరించిన అననుకూలపరిస్థితికి లోనైనోయాయో, అట్టి అననుకూల స్థితికి ఇండియా సైన్యాలు కాశ్మీర్ లో పాల్పడ్డాయి. ఎంతబలం వుండి, ఎంత ఆయుధసంపత్తివుండి, నేల పరిగా వుండని కారణంగా రష్యా ఫిన్‌లాండులో దెబ్బతింది.

ఇవ్వాళ్ళ ఉదయం 11½ గంటలకు మౌంట్‌బాటన్ తన ఉద్యోగి బృందాన్ని సమావేశపరిచారు. నేను, లోనీ, నర్నాన్, హజారైనాయు. తిగువాతి వి. పి. వచ్చాడు. భూర్వం ఎంతో హాయిగా ఈ సమావేశాలు జరిగేవో, నేటి ఉదయం ఈ సమావేశం అంతే హాయిగా జరిగింది. క్రిష్ణన్ పండుగ అవసరాన్ని పురస్కరించుకొని, మౌంట్‌బాటన్ నెహ్రూకు ఒక లేఖ వ్రాశారు. ఆ లేఖను చూచి పరామర్శించడానికి ఈ సమావేశం ఏర్పాటయింది. ఈ సందర్భంలో అమితి జాగ్రత్తగా మెలగాలని, సంయమనాన్ని చూపెటాలని ఆయన నెహ్రూకు ఒక విజ్ఞప్తిచేశారు. పాకిస్తానుతో యుద్ధానికి అంటూ దిగితే అది ఏవిధంగా నెహ్రూయొక్క విదేశాంగవిధానంయొక్క ఔచిత్యాన్నంతా మంటగలిపివేస్తుందో తెలియజెబుతూ, ఒక పేరాను చెర్చడం మంచిదని నేను సూచించాను. ఈసవరణ బాగున్నదని వి. పి. అన్నాడు. మౌంట్ ఆ పేరాను చేర్చడానికి అంగీకరించాడు.

నెహ్రూకు మౌంట్‌బాటన్ బ్రాసిన ఈ ఉత్తరం చరిత్రదృష్ట్యా చాలా ప్రధానమైంది. ఈసమస్యను పరిష్కరించడంలో నెహ్రూ స్థిమితత్వాన్ని, బలాన్ని, ఇది చేకూర్చగల్గుతుందనడంలో నాకెట్టి అనుమానమూ లేదు. అందులోను ఈ కాశ్మీర్ వ్యవహారం నెహ్రూ హృదయానికి అత్యాసన్నిహితమైంది. ఆయన కాశ్మీర్ బ్రాహ్మణుడు. షేక్ అబ్దుల్లాతో ఆయనకు వున్న రాజకీయ సహచర్యం, స్నేహితం దీర్ఘమైంది. ఇన్ని విషయాలు సందర్భపడి, అనాసక్తంగా ఈ సమస్యను గూర్చి ఆలోచించే పాపకాలాన్ని గాని, నిర్ణయాలకు దిగగల దార్ఢ్యాన్ని గాని సమకూర్చలేకపోతున్నాయి.

### నెహ్రూ నైతిక ఆధ్యాత్మిక సంపత్తి

సెప్టెంబరు నెల అంతంలో మా అమ్మకు ఉత్తరం లో నెహ్రూ నైతిక సంపత్తి యెట్టిదో ఆధ్యాత్మిక ప్రతిపత్తి యెట్టిదో కొన్ని మాటలు వ్రాశాను. అని ఇవి. గడిచిన కొన్ని నూసాలుగా నెహ్రూ తనలో వున్న ఉదాత్త భావాన్ని పండించుకొన్నట్లు మరెప్పుడు పండించుకోలేదు. ఆయన నైతిక సంపత్తి అమేయమైంది. ఆధ్యాత్మిక బలం సంపన్నమైంది. అందువల్లనే ఆయన దైనందినం ప్రభుత్వ కార్యకలాపాల్లో తోచే సంకటస్థితులకు లొంగిపోకుండా మనోవిషయకమైన బంధుర భావతీవ్రతలకు తల ఒగ్గకుండా స్థిరప్రజ్ఞతో భాసిస్తున్నారా అనిపిస్తూ వుంటుంది.

### నెహ్రూనుగూర్చి, గాంధీని గూర్చి విమర్శలు

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ, 26, డిశెంబరు, 1947, శుక్రవారం: కాశ్మీర్ సమస్యవల్ల కల్గుతున్న క్షోభ అందరి ముఖాలమీద స్పుటంగా కన్పిస్తున్నది. తనకు ఇట్లా అవుతున్నదని తెలియకుండానే నెహ్రూ కాలుజారి పడినా, అది ఈ పరిస్థితులలో, అసంభవం కాకపోవచ్చునని మౌంట్‌బాటన్ ఈ రోజున అన్నారు. ఇంగుకు పరిస్థితుల ఒత్తిడి కారణమైనా కావచ్చు. లేకపోతే ఒకానొక స్థితి ఏర్పడి, ఇతరుల పొగడ్తలకు, తోహాయులకు లొంగిపోయినా పోవచ్చు. ఇట్టి పరిస్థితి ఏర్పడుతుందేమోనని మౌంట్‌బాటన్ చాలా ఆదుర్దా చెందుతున్నారు. ఈ విధమైన ప్రమాదం అంటే ఏమిటో ఆయనకు తెలిపినట్లు మరొకరికి తెలియదు. అందువల్లనే ఆయన ఉన్నతమైన తన యీ పదవిని విసర్జించాలని, తిక్కువ పదవి గ్రహించి, తిరిగి బ్రిటిష్ నౌకాబలంలోకి వెళ్లిపోవాలని అనుకుంటున్నారు.

మరి ఈ ఇండియాను వదిలిపోవడం అన్నది గూడా ఒక విచిత్రమైన సమస్యగా ఆయన మనస్సులో అవభాసిస్తున్నది. ఈ సంవత్సరం గడిచిన అనంతరం ఇంకో సంవత్సరం వుండిపోవడం అంటే అరికాలిది తీసి నెత్తికి రాదుకున్నట్లే అవుతుందన్న భావం ఆయన లో నడియాడుతున్నది అట్లా వుండటం అంటే కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చేదాకా వుండటం అన్న మాట. అదే జరిగితే, ఒక బ్రిటిష్ గవర్నర్ జనరల్ చేతుల్లో అధికారాన్ని, భారతీయుడైనట్టి రాజ్యాధిపతికి సమర్పించడం అవుతుంది. అప్పుడు ఇండియా జాతీయ స్వయంప్రతిపత్తి కాని విధానాన్ని అనుసరించాలంటే, కొంత కాకపోయినా కొంత కష్టం అవుతుంది. కామన్వెల్త్‌లో దానికి కొంత ముడిపడాలి వస్తుంది. ఇక ఈ వ్యవహారం అంతటిలో ఏమైందంటే, భారతదేశంలో ఒక ప్రభుత్వం అధునాతనమైన ఒక రాజ్యాన్ని నిర్మించడానికి ప్రయత్నిస్తూ, రోగం నిల్వలకు దిగవాళ్ళను, ధరలు పెంచి గోక్కపాలను నింపుకోవాలని చూచే వాళ్ళను అరికట్టే అధికారానికి తీసుకవదలికోగ్రోవలసి వస్తున్నది. ఒక వేళ వల్లే వారిని ఏమన్నా చేయగూలంటే, వారికి హృదయపరివర్తనం కల్గేటట్లు విజ్ఞప్తులకు దిగకుండ వినా వేరే ఏవిధ మార్గాలకైనదుకు వీలు లేదు. మరిఇప్పుడు దేశంలో ఏ ఆహారదాన్యాల విషయమై కొరత ఏర్పడివుందో, వాటి మీద గూడా కంట్రోళ్లు వుంచేందుకు వీలు లేదు. ఈ విధమైన విధానాన్ని ఒక్క మౌంటుబాటన్‌కేకాదు, ప్రభుత్వంలో సభ్యులుగావున్న కాంగ్రెసీ తిరుగులు, పెద్దపెద్ద ఉద్యోగస్తులుఅంతా గూడా అనుసరించడం తగదనేటి, తగదన్నారు. గాంధీఅంటే వున్న భయంవల్ల ప్రభుత్వం ఇట్లాచేయక తప్పిందికాదు. ఇక ఇందువల్ల ఎన్ని దుష్ఫలితాలు ఉప్పతిల్లాలో, అన్ని దుష్ఫలితాలు ఉప్పతిల్లాయి. ద్రవ్యం ఉల్బణత్వాన్ని పొందింది. ధరలు హెచ్చాయి. ఒక్క ప్రభుత్వోద్యోగులు జీతాలే, ఈ ధరలు హెచ్చిన కారణంగా, 8 కోట్ల రూపాయలదాకా అదనంగా పెంచవలసి వచ్చింది. గాంధీ ఆర్థికసూత్రాల ప్రతిష్ఠను తిట్టుకొంటూనేందుకు పెంటనే మరో 10 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే నేగాని, స్థితిగతులు అదుపులో ఆగని పరిస్థితి ఏర్పడింది. పంచదార, ఉప్పు- వీటి ఖరీదు ఆకాశాన్ని అందుకుంది. ఒక ఉప్పుఖరీదు ఎంత పెరిగింది అని ఆరా తీస్తే, పూర్వంకన్నా, ఇప్పుడు 50% పెరిగినట్లు తేలివచ్చింది.

## "రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధవహించండి"

### భారతప్రభుత్వానికి తిరుపతి పురపాలక సంఘ విజ్ఞప్తి

తిరుపతి, నవంబరు 17: ఈ పురపాలక సంఘం వారు గత సాయంకాలం సమావేశమై, భారత ప్రభుత్వ పంచవర్ష ప్రణాళికను చర్చించారు. రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధవహించాలని భారతప్రభుత్వాన్ని కోరుతూ ఈ సందర్భంలో ఒక తీర్మానం చేశారు.

తీర్మానంలో ఇలా ఉన్నది.

"పంచవర్ష ప్రణాళిక ద్వారా భారతదేశాభివృద్ధికిప్రభుత్వంపూనుకోవడం ముదావహం. అయితే మద్రాసు రాష్ట్రంలో వీదప్రాంతమగు రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధవహించాలని, ముఖ్యంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తిస్కీములు, పశుపోషణ, పరిశ్రమ, గ్రామప్రాంతాల వైద్యసౌకర్యాల అభివృద్ధికి సంచార వైద్యాలయాలస్థాపన, పట్టణాలలో నీటి సరఫరా, మురుగుపారుదల ఎక్కువగా సాంకేతిక విద్యాలయాలను స్థాపన గ్రామప్రాంతం అగ్రహారాల అభివృద్ధి రాయలసీమ ఖనిజసంపదను సంపాందించుట, ఈ మొదలగువాటికి సంబంధించిన స్కీములకు తొలిప్రాధాన్యమివ్వాలని, పురపాలక సంఘంవారు భారతప్రభుత్వాన్ని కోరుతున్నారు.

(పి. జి. వి.)

## పుట్టుగ్రుడ్డికి పూర్తి కంటి చూపు

సికిందరాబాదు, నవంబరు 17: మోమినాబాదులోని ప్రభుత్వపు కంటి ఆస్పత్రిలో శస్త్రచికిత్స పొందిన ఫలితంగా మధ్యవయస్కుడైన ఒక పుట్టుగ్రుడ్డికి చక్కటి కంటిచూపు వచ్చింది. పుట్టడమే ఆయన రెండు కండ్ల లోనూ పొరలతో పుట్టాడట.

### గుండీ కార్ఖానాల కార్మికులు

సికిందరాబాదు, నవంబరు 17: సంస్థానంలోని వివిధ గుండీకార్ఖానాల పని వారికి, యజమానులకూ తటస్థించిన తగాదాలో పారిశ్రామిక ట్రిబ్యూనల్ వారిచ్చిన తీర్పును అమలుకు పెట్టనందుకు నిరసనగా బందలకు పందల గుండీ కార్ఖానాల పనివారు ఇవాళ ఒక పెద్ద ఊరేగింపు జరిపారు. తమకష్ట నష్టాలు పత్రికలకు నివేదించుకొన్నారు. ట్రిబ్యూనల్ తీర్పును అమలుకు పెట్టని యజమానులపై తగిన చర్య తీసుకోబడుతుందని కార్మిక మంత్రి పనివారి ప్రతినిధులకు హామీ యిచ్చారు.

### కర్నూలుజిల్లాలో కాంగ్రెసుకు తీవ్రమైన పోటీ?

(స్వకీయ విలేఖరి)

నంద్యాల, నవంబరు 17: కర్నూలు నియోజకవర్గమునుండి కాంగ్రెసు అభ్యర్థికి పోటీగా శ్రీ అడిపాల రామస్వామి (స్వతంత్రి) కందుల ఓబులరెడ్డి (కృషకక్లోక్ పార్టీ), యస్. పుగుపోత్తం (సోషలిస్టు) గార్లు పోటీజేయనున్నట్లు తెలుస్తున్నది.

కోయిలకుంట్ల నియోజకవర్గమునుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి (జిల్లాబోర్డు అధ్యక్షులు) గారును, శ్రీయుతి యం. వెంకటసుబ్బారెడ్డి (సోషలిస్టు) గారును పోటీజేస్తున్నారు.

నంద్యాల నియోజకవర్గమునుండి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీయుత జి. రామిరెడ్డిగారును, స్వతంత్ర అభ్యర్థిగా శ్రీయుతి నుల్లు సుబ్బారెడ్డి గారును, వెనుకబడిన జాతులసంఘ అభ్యర్థిగా శ్రీయుతి బండారు నాగన్నగారును పోటీజేయనున్నారు. కమ్యూనిస్టులు గూడా యీ నియోజకవర్గమునకు తమ అభ్యర్థిని నిల్ప ప్రయత్నిస్తున్నారు.

పార్లమెంటుకు నంద్యాల నియోజకవర్గమునుండి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీయుతి సూరా రామిరెడ్డి గారును, స్వతంత్ర అభ్యర్థులుగా శ్రీయుతి యం. కె. బి. రెడ్డిగారును, కాయపం శేషగిరిరావుగారును పోటీజేస్తున్నారు.

ఈ జిల్లాలో అన్ని నియోజకవర్గములలోను కాంగ్రెసు అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులనుండి తీవ్రపోటీ నెదుర్కొనవలసి యున్నది.

## పాపాయి పుట్టింది

శైశవదశలో గారాబంగా పెరిగి, బాల్యదశలో శ్రద్ధ చేయబడే నేటి పిల్లలే త్వరలో ప్రపంచంలో స్వతంత్ర జీవన సాగిస్తారు. తమ బిడ్డల భావి సంక్షేమాన్ని, భద్రతను సుస్థిరపరిచే తల్లిదండ్రులే బుద్ధిమంతులు, ధన్యజీవులు. ఇప్పుడు భద్రపరిచే సొమ్మును యోచించి పెట్టుబడి పెట్టడం ద్వారా బిడ్డల భావి సౌకర్యాలను సుస్థిర పరచవచ్చు.

వన్నెందు సంవత్సరాల నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లపై పెట్టుబడి పెట్టడం కన్న ఉత్తమం మరేది లేదు.

- చేరువనున్న తపాలాపీసునుంచి సులభంగా పొందవచ్చు.
- రు. 100 కు 12 సంవత్సరాలలో రు. 150 లభిస్తాయి.
- 50 పర్సెంటు బోనసుపై ఆదాయపు పన్ను చెల్లించవ నక్కరలేదు.

**నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు**

సొమ్ము వాపసుకు భారతప్రభుత్వం హామీనిస్తుంది.

మీ బిడ్డకు భద్రత అను కానుక నివ్వండి

భారత నేషనల్ సేవింగ్స్ కమిషనర్, ఆర్థికమంత్రి కార్యాలయం, గార్డన్ రీజిల్, సిమ్లావారి ప్రకటన

AC 291 T6

## కొరియా యుద్ధ విరమణ ఆలోచన

(1 వ పేజీ తరువాయి)

ఎనక సంప్రదింపులు జరిపిన కామాండర్ల సమీపంగా హాయి పద్ధతి తీరాన్ని సమీపిస్తున్నది. ప్రస్తుత యుద్ధరంగం పేహాంగు నాయుంటే, తెలుపు 500 సదరపు మైళ్ల ఘోభాగాన్ని (ఉత్తరకొరియాలో నుంచి) వదులుకోవలసి వస్తుందని ఉత్తరకొరియాకు తెలియాలి ఇవలనే వివరించింది.

పై చెప్పిన నాలుగు పరతులనే కాకమిత్రిగా జ్ఞప్తి నిధులు ఈ కింది హామీలనుకూడా కోరినట్లు వాషింగ్టన్ వార్త ఒకటి తెలుపుతున్నది:- (1) యుద్ధఖైదీల పరటా. (2) యుద్ధ విరమణ ఒప్పందాన్ని అదనపు సేనలు తీసుకునని గావటానికి ఉపయోగించేది లేదన్నహామీ (3) కుదిరిన ఒప్పందాలు సరిగా అమలు జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించే ఏర్పాట్లు చేయాలి.

### కమ్యూనిస్టుల సుముఖత

ఈ ప్రతిపాదనలను కమ్యూనిస్టులు అంగీకరించేట్లే కనిపిస్తున్నదని మిత్రరాజ్యాల ఉద్యోగికర్నల్ లేవీ నేడు సూచనాక్లో ప్రకటించారు. ఈ ప్రతిపాదనలు తమ సూత్రాలకు అనుగుణంగా ఉన్నవనీ, వాటిని అంగీకరించక పోవటానికి కారణం కనిపించదనీ కమ్యూనిస్టు ప్రతినిధి జనరల్ కీ అన్నట్లు ఈయన తెలియజేశాడు. మిత్రప్రతిపాదనలకు కమ్యూనిస్టులు ఇంతి త్వరగా సుముఖతను ప్రకటించటానికి ఇదే మొదటిసారి అని ఆయన అన్నారు.

కొన్ని వేలమంది మిత్ర ఖైదీలను కమ్యూనిస్టులు సరికి పేసినట్లు అమెరికన్ సైన్యోద్యోగి లెఫ్టినెంట్ కర్నల్ చేసిన ఆరోపణ యుద్ధ విరమణ సంప్రదింపులకు అడ్డుపుల్ల వేసేనిమిత్తం చేయబడ్డదురారోపణ అని పేకింగ్ రేడియో, ఉత్తర కొరియన్ అధికారులు ఉద్ఘాటించారు. మిత్రసేనలే తమకు చిక్కిన ఖైదీలను చిత్రవధ చేసినట్లు తాము నిరూపించగలమని వారుఅన్నారు. కర్నల్ హాన్సే త్వరపడి ఆప్రకటన చేసినందుకు విచారిస్తూ మిత్ర సర్వసేనాని నేడొక ప్రకటనచేశారు. అయితే హాన్సే ఆరోపణలను మాత్రం నిరాకరించలేదు.

మధ్యరంగంలో చోర్వాన్ సమీపంలో కమ్యూనిస్టులు స్థానికంగా దాడులుజరిపారు. చోర్వాన్ దగ్గర మిత్రసేనలు వెనక్కు తగ్గినవి. మిగిలిన చోట్ల దెబ్బ కొచుకుంటున్నవి.

### బ్రిటిష్ పార్లమెంటులో ప్రతిపాదన

11 మంది లేబర్ పక్ష సభ్యులు నిన్న బ్రిటిష్ పార్లమెంటులో ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రస్తుత యుద్ధవిరమణ రేఖ హద్దుగా తక్షణం కొరియాలో యుద్ధాన్ని ఆపటానికి బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు.

యుద్ధవిరమణ సంప్రదింపులు జరిగే సమయంలో కామన్వెల్తు సేనలను దండయాత్రలకు ఉపయోగించేది లేదన్న హామీని మిత్రసేనాని రిడ్జివే దగ్గరనుంచి బ్రిటిష్ ప్రధాని హామీకోరాలని లేబర్ సభ్యుడు విల్కాక్ కోరారు. దానికి చర్చిల్ నిరాకరిస్తూ, తనకు రిడ్జివేమీద సంపూర్ణ విశ్వాసంవున్నదనిఅన్నారు.

## థ్రూమాన్‌తో వార్ సమ్మేళనం

### ఇండియా సమర్థన

న్యూఢిల్లీ, నవంబర్ 17. భద్రతా మండలిలో కశ్మీరుసమస్యకు పరిష్కారాన్ని అభ్యర్థిస్తూ ఇండియా సమర్పించిన ఇర్జీ అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

రెండు సంవత్సరాల కిందట ఇండియా మండలి సమక్షానికి వచ్చినప్పుడు అతి తీవ్రంగా ప్రతిఘటించింది.

ప్రస్తుతపు ఇండియా ప్రభుత్వ దేశాల పైభరిలోగూడా వస్తున్న మార్పును గూర్చిచెప్పుతున్నదని పరిశీలకులు చెప్పుకున్నారు.

## ఇరువురు కొత్త సౌకాధిపతుల నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 14: భారత నౌకాబలంలోని డెప్టోయిలు "రంజిత్" అధిపతి గాకమాండర్ ఎస్. ఎన్. నందా, డెప్టోయిలు "రాణా" అధిపతిగా కమాండర్ కె. ఆర్. నాయర్ కొత్తగా నియుక్తులైనారు. కమాండర్ నందా ఇటీవల తన కొత్త పదవిలో ప్రవేశించారు. "రాణా" అధిపతి కమాండర్ నాయర్ కొలదిరోజులలో ఆ నౌకపై ఆధిపత్యం స్వీకరించనున్నారు.

## యూరప్ సైనికాధికారులతో బ్రాడ్లీ సంప్రదింపులు

లండన్, నవంబరు 14: అమెరికన్ యుద్ధశాఖాధిపతి జనరల్ బ్రాడ్లీ నేడు వాషింగ్టన్ నుంచి ఇక్కడికి వచ్చారు. రోమ్‌లో జరగబోయే అట్లాంటికు సైనిక నిపుణుల సంఘ సమావేశాన్ని గురించి ఈయన బ్రిటిష్ నాయకులతో చర్చిస్తారు.

రేపు పారిస్ వెళ్ళి, అక్కడ జనరల్ ఐసన్ హోవర్ అమెరికా రక్షణ సంఘ డైరెక్టరు లావెట్, అమెరికన్ రక్షణ సచివాలయ శాఖాధిపతి హారిమన్‌లతోనూ బ్రిటిష్ ఫ్రెంచి సైనికోద్యోగులతోనూసంప్రదిస్తారు. జర్మన్ సైనికదళాలను కలుపుకుని వెంటనే యూరప్ సైన్యాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఈయన త్వరపెట్టబోతున్నట్లు తెలుస్తున్నది.

ఈ 17 వ తేదీ ఉదయం విజయవాడ వద్ద క

# కాంగ్రెస్‌కే వోటు; కాంగ్రెస్‌ద్వారానే అభ్యుదయం

## రేడియో

### నవంబరు 20 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8 అంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు హిందీ పాఠము మానవుడిరిమ రక్షణ విధులు ప్రసంగం 1 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సాహిత్యము లోని కొన్ని భోగలు విజయగాథలు ప్రసంగం బృందగానము 4 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నగరములు గ్రామములు కొరాంటి నగరము ప్రసంగం పై వికల్‌రావు బృందగానము ప్రశ్నాత్మక చిత్రములు తిరుచిరపల్లి చరుపు ప్రసంగం వి. ఎల్. నరసింహం.

సా॥ 5-30 శాస్త్ర వసంతాగమన 5-30 ఆరికి రాల పత్యనారాయణమూర్తి వయోలిన్ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీత మంజరి (బి) ఎ కమలదేవి ఎ. ఎల్ గిరి స్టేజియంతీమూ 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయంగోసి రచన నిర్వహణ ఎస్ రాధా కృష్ణదాస్ నిర్వాహణ పాటన్ జానపదగీతం విశేషాల ప్రకటనలు రచన పాలాపరమము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గోసి గానము 7-30 సంగీత శిక్షణ 7-45 చిత్ర జాలి (బి) మహిళా కాలజ్ మహిళా మజాలీ బాబుల్ 8 నాటం వసంతాగమన 8 30 అరిపిరాం పత్యనారాయణమూర్తి వయోలిన్ 9 అంగ్లమున వా॥ 9-15 అంగ్లమున ప్రసంగం 9-30 మంగళం

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 ఎస్. వి. సౌందరాజన్ 8 అంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు తమిళమున 1 మహిళామండలి కలగన్నా నే గీతం పిల్లల మూవికాలవ్యక్తి కృషి ద్వారం చిత్ర ప్రసంగం ఇంటూరి వెంకట మైత్రేయ కాత్యమిమ్మేశరం పాడి వా॥ ఇవి వేసి చూడండి ఆలాపి వెంకటరాయలు ప్రసంగం ఎం. శేషం 1-30 గీతమంజరి (బి) 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలిం సంగీతం (బి) 2-10 (ఎ) వరకు 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తమిళమున 4-30 పాత్రాభినయగీతం (బి).

సా॥ 5-30 ఏ కె. మందరరాజన్ వయోలిన్ 6 అంగ్లమున వా॥ 6-10 ఎం కణపతిరాన్ 7 కె. కె వయోలిన్ (బి) 7-30 తమిళమున ప్రకటనగం 7-45 తమిళ కంకరాత్రి పిల్ల 8 అంగ్లమున వా॥ 9-15 హిందీ పాటమ 9 30 (బి) వరకు 10 వాద్యసంగీతం (బి) 10-30 మంగళం

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) హేమమాలిని నరసింహ విజయరామన్ వి. వి. 7-30 (ఎ) వరకు.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 1 గీత మాలిక (బి) 1-30 అంగ్లమున వా॥ 1-40 (బి) వరకు సంగీతం (బి) 1-50 తెలుగున వా॥ 2 పాటంగి పిల్లలు విద్యామండలి 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు.

సా॥ 5-30 (ఎ) వరకు 6-20 పాయింగీతం (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతము సాహిత్యము ప్రసంగం రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ 7 45 (ఎ) వరకు 9-15 తమిళమున వార్తలు 9-30 ఎస్. రామప్పాయి 10 (బి) వరకు 10-30 మంగళం

### హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీ పాట కార్యక్రమం రమిగ 7-20 వార్తలు సంగీతం 7-50 రికార్డులు 8 అంగ్లమున వా॥ 8-15 కె. ఎస్ గోపాలన్ 8-30 డి. ఆర్ కృష్ణమాచార్

మ॥ 12-30 వార్తాలాప 1 రుంబార్ (బి) 1-10 సంగీతమర (బి) 1-20 కాదన్వరం (బి) 1 30 అంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (బి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 అంగ్లమున వా॥ 6-10 పాటకి ప్రకటనలు 6-20 అలాదాన్ ఆలీ 6-45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ కవగానము కాదక రచనలు మూర్కెట్ రచన వాతావరణము 8-45 భారతీయ కళాత్మాన్ మూర్తిపాద్య మూర్తి ప్రసంగం ఎం. రామారావు 8-30 వి. ఆర్. పాట్నాకర్ 9 అంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 పతిరుగోడ సారికత అప్పా విరరాజుగార్లు 10-15 మంగళం

### కార్పొరేషన్ బ్యాండు

మద్రాసు, నవంబరు 18: రేపు పాయంకాలం బజన్నర గంటలకు పెరీనాలో న్యూ బాండ్ స్టాండ్‌వద్ద కార్పొరేషన్ బ్యాండువారు ఏర్పాటు చేశారు.


### 'వీరామృతం'

20 రోజులో నవాయి 40 రోజులో పవాయి మేహం, 80 రోజులో నవాయి కుష్ఠులను విద్యాలు మొదట్టును రోజు రోజుకు గండ గండకు గుణం గ్యారంటీ 20 రోజులకు 3 మండలపెట్టుకు 6-0-0 మాత్రం లలిత మెడికల్ స్టోర్సు, రాజమండ్రి.


## అపరిమితోత్సాహంతో ఎన్నికలప్రచారం

### పెనుగొండ నియోజక వర్గంలో ప్రచారం

తిణుకు, నవంబరు 14: పెనుగొండ పట్టణం ప్రజలు మున్న సాయంత్రం 60 జతల ఎడ్లు పూన్చిన బండిపై కాంగ్రెసు నాయకులు శ్రీ గొర్రెపాటి బుచ్చిఅప్పారావు, (విశాఖ జిల్లాబోర్డు ప్రెసిడెంటు) అప్పలనాయుడు; శ్రీ మాగంటి బాబినీడు, శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి; నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పడింపల్లి తిరుపతి రాజాగార్లను తోడ్కొని వచ్చారు. సభకు చుట్టుపట్ల గ్రామాల నుండి 8000 మంది వచ్చిరి. శ్రీ అప్పారావుగారు తిమ్మ ప్రసంగంలో కాంగ్రెసులో పోటీచేసే ప్రజాపార్టీని నిశితంగా విమర్శిస్తూ వీరు పదవులు కోల్పోయిన అనంతరం వచ్చిన నిష్పక్షపాతపల్ల ప్రత్యేక పక్షాన్ని పాటించారనీ, వీరికి నిర్దుష్టమైన ప్రణాళికగాని విధానంగాని సిద్ధాంతంగాని ఏమీ లేవనీ పైగా తిమ ఆశయములు గూడా కాంగ్రెస్ ఆశయములేనని ఓకటంక చెప్పుచు కాంగ్రెసును ఓడించడానికి వీరు అడ్డమైన వారితోను చేతులు కలపటం గర్హనీయమనీ మిగతా పోటీదారులు, కమ్యూనిస్టు పక్షములకు దేశవ్యాప్తంగా బలంలేదనీ, చెప్పారు. కాంగ్రెసుకే మీ ఓట్లిచ్చి రానున్న ఆయిదేళ్లలోను ప్లానింగు కమీషన్ వారి పంచవర్ష ప్రణాళికను అమలు జరిపి తద్వారా దేశంలో బ్రహ్మాండమైన పరిశ్రమలు, ప్రాజెక్టులు, యంత్ర నిర్మాణ పుకార్యక్రమాలు అమలుపర్చి తద్వారా దేశప్రజలకు హెచ్చుగుడ్డలను ఇతోధికం చేసేందుకు అవకాశం వుంటేందుకు కాంగ్రెసుకే మీ వోట్లివ్వండని అర్థించారు. సభలో శ్రీయుతులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి శ్రీ పడింపల్లి తిరుపతిరాజా గార్లుకూడా ప్రసంగించారు.

### పడవలి

"దేశంలో కమ్యూనిస్టు అరాజకచర్యలను అరికట్టి శాంతిభద్రతలను నెలకొల్పిన కాంగ్రెసుప్రభుత్వాన్నే మీరంతా ఓట్లిచ్చి బలపర్చాలి"నిషుమారు 5000 మంది కూడిన బహిరంగసభలో శ్రీ మాగంటి బాబినీడుగారు ఉద్ఘాటించారు, రాత్రి సుమారు 10 గం॥లకు బహిరంగసభ జరిగింది. గ్రామ కాంగ్రెస్ సంఘం గ్రామ బలసంఘంవారలు వివిధప్రతాలు చదివారు.

సభలో శ్రీ యుతులు గొర్రెపాటి బుచ్చిఅప్పారావు, అప్పలనాయుడు, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి (పభృతులు ప్రసంగించారు. అనంతరం "కాంగ్రెసు ప్రజలకు ఏమిచేసింది" అనే బుర్రకథను కొబ్బూరి ఎర్రింగారు బుర్రకథ యాపంలో శ్రావ్యంగా చెప్పారు. సభకు బుర్రకథకు చుట్టుపట్ల గ్రామాలనుండి ఆ వేలకులు తండోపతండాలుగా వచ్చిరి. కార్యక్రమాన్ని జయప్రదంచేశారు.

### కాంగ్రెస్ ప్రదర్శనం

పచ్చేసల అత్తిలిలో సుబ్బారాయుడు సమీప తీర్థ ఉత్సవములకు పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ప్రదర్శనములు జరుపబడినవి జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పడింపల్లి తిరుపతిరాజుగారు తెలియజేస్తున్నారు. ప్రదర్శనంలో కాంగ్రెసు ప్రభుత్వకృషిని చిత్రపటాలు గ్రామ్‌ఫోన్ సంగీతము చిత్రపటముల ద్వారాను అంకెల వివరములతో చూపబడునని వివరించారు.

ఈ విలేఖరితో శ్రీ తిరుపతిరాజుగారు యిలా చెప్పారు. (పతిగోదావరి జిల్లా బహిరంగ సభలు జరుపుచున్నామని, దాదాపు నియోజకవర్గంలో అన్ని గ్రామాలు గ్రామాలలోని (పతి యిల్లు (పతిమనిషికీ కలుసుకొని కాంగ్రెసు కే బలపర్చవలసినదిగా ఇంటింటికీ (ప్రచారం జరుపుచున్నామనీ కాంగ్రెసు విజయము నిశ్చయమనీ నుడివిరి. ఇరిరపార్టీలు తిమ (ప్రచారంలో కులతిత్వమును రెచ్చగొట్టటా (ప్రజలు దానికి ఎట్టు విముఖంగావుండి కాంగ్రెసును బలపర్చుటకు ఎలా ముందుకు వస్తున్నదీ వివరించారు.

పెనుగొండలో నియోజకవర్గ కాంగ్రెసు ఎలక్షను ఆఫీసు 9-11-51 న తెరువబడినది. శ్రీ జంపన సత్యనారాయణ రాజుగారు ఆఫీసు కార్యదర్శిగా వారి పర్యవేక్షణలో ఎలక్షన్ కార్యకలాపాలు జరుపుచున్నవి. పెనుగొండ పోర్టుమెన్ లో ఆపరేటివ్ వర్కర్సు యూనియన్ వారు వారి శిలువులోజు (పతి ఆదివారమూ 100 పైబళ్ళమీద ఫీర్కాలో (ప చా ర ము చేయుటకు నిర్ణయించారు.

### మంగళగిరిలో కాంగ్రెసు ఎన్నికల (ప్రచారం

మంగళగిరి, నవంబరు 16: మద్రాసు శాసనసభకు మంగళగిరి నియోజకవర్గము నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయింపబడిన శ్రీ తులూబంధుల నాగేశ్వరరావుగారు యిప్పటి ఎన్నికల (ప్రచార కార్యాలయము స్థాపించారు. శ్రీ మేకా కోటిరెడ్డి, నాగేశ్వరరావుగార్లు చుట్టు గ్రామములకు బళ్లి తిరుగుట కాంగ్రెసుకు యివ్వవలెనని కోరుతూ (ప్రచారము చేస్తున్నారు. (స్వ. వి.)

### చేబ్రోలు

స్థానిక ఉన్నత పాఠశాలవరణలో శ్రీ వి. వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన యీ నెల 12 న విద్యార్థి కాంగ్రెసు సభా సభ జరిగినది. (ప్రారంభోపన్యాసకులు శ్రీ ఎస్. శివరామ్(ప్రసాద్ గారు విద్యార్థులకు రాజకీయములు తెలియుటవలన దేశమునకు కలుగు మేలును గురించి చెప్పుతూ మూర్తులు విద్యతో పాటు కొంతమంచు రాజకీయములు తరగతులు నూర్కోల్లో అవసరం అని చెప్పినారు. అభ్యుదయనిరోధకపార్టీల లోని లోపములను విమర్శిస్తూ కాంగ్రెసు (ప్రభుత్వము దేశమునకు చేసిన మేలును (ప్రజాస్వామ్యములో చాటిచెప్పవలెనన్నారు. శ్రీ పి. వి. కేశవరావు రెండవ వారు మాట్లాడిరి. అధ్యక్షోపన్యాసముతో సభ ముగిసినది. శ్రీ ఎస్. ఎల్. బాబుగారు వందనములు తెలిపారు.

### అమృతలూరు నియోజక వర్గంలో కాంగ్రెస్

తెనాలి, నవంబరు 18: ఈ తాలూకా అమృతలూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నలుపోలు సీతారామయ్య గా॥ శ్రీ కల్లూరి చంద్రమౌళి కొత్తిరెడ్డి రామయ్య గార్లు నిన్నటినుండి కొల్లూరు (క్రాప్ లోను పూడి పరవాపురం తూర్పూరు, అనంతవరం ముదలకు గ్రామాలలో బహిరంగ సభలు జరిపి ఉపన్యసించారు. "దేశాభివృద్ధి కాంగ్రెసు చేసిన సేవనుగూర్చి ప్రస్తుత ఎన్నికలలో కాంగ్రెసువారు ఎంగుకు వోటేవ్వాలిన అవసరంగురించి కాంగ్రెసు ఎన్నికల (ప్రణాళికను గురించి విశదపరచారు.

### కొల్లిపర పరిధిలో

తెనాలి, నవంబరు 18: ఈ తాలూకా కొల్లిపర పరిధిలో కాంగ్రెసు అభ్యర్థి అనుకు రామిరెడ్డిగారు భీమవరపు బసిరెడ్డి వెనిగళ్ల సత్యనారాయణ తియ్యమూర సుబ్బారెడ్డి అంచాజగన్నాథరావు రెడ్డిముత్తుల రామిరెడ్డి మొదలగువారు దుగ్గిరాల తుమిని మొదలగు గ్రామములలో కాంగ్రెసు ఎన్నికల (ప్రచారము (ప్రారంభించారు.

### డా॥ అచ్యుతరామయ్యగారు

బందరు, నవంబరు 16: రాష్ట్ర శాసనసభకు బందరు నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థియైన డా॥ రాళ్లపల్లి అచ్యుతరామయ్యగారు నిన్న పాయంకాలము తిమ ఎన్నికల కార్యాలయము 'ఆనంద భవనము'లో తెరిచారు. కార్యాలయ (ప్రారంభోత్సవము డా॥ పాతిరాజు కోధివాచలపతి రావుగారు జరిపారు. జనాబీ మీర్జా గులాం హుస్సేన్ బాహాబుగారు కాంగ్రెసు పతాకను ఎగురవేశారు.

శ్రీ కొడాలి అంజనేయులుగారు ఎన్నికల సందర్భమున కార్యకర్తల కర్తవ్యమునుగూర్చి ముచ్చటించారు. పండితి వెంకటాచార్య జన్మదినోత్సవమైన యీరాడు కార్యక్రమము (ప్రారంభించుట శుభసూచకమనియూ, కార్యకర్తలెలరూ తిమకు సర్వవిధములా తోడ్పడి కాంగ్రెసు కు విజయము చేకూర్చి వలసిందనియూ డా॥అచ్యుతరామయ్యగారు వినుతి చేశారు.

శ్రీ బిన్నకోట రాములింగం గారు వచ్చినవారికి పండ్లు తాంబూలము పంచిపెట్టారు.

### రఘురామయ్యగారి ఎన్నికల కార్యాలయం

తెనాలి, నవంబరు 18: తెనాలి, రేపల్లె నియోజకవర్గం పార్లమెంటు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్తా రఘురామయ్యగారు, తెనాలి మారిసుపేటలో ఎన్నికల (ప్రచార కేంద్ర కార్యాలయాన్ని స్థాపించారు.

### వంకరకుంటి

గ్రామ కాంగ్రెసు పంచాయితీ యూనియన్ వ్యాస. ఆర్. రామకృష్ణారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. హెచ్. లక్ష్మీనరసింహరాజు, పి. గంగిరెడ్డిగారు (ప్రార్థనలు జరిపారు. ఎ. సి. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, ఈ నాల్గేండ్లలో కాంగ్రెసు (ప్రభుత్వాలు సాధించిన పనులను వివరించారు. (ప్రజలంతా కాంగ్రెసుకు ఓటు చేసి తిమకూర్చు ను పద్నినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

### కొవ్వూరు నియోజకవర్గం

తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు మద్దుకూరి వీరాస్వామి, కార్యదర్శి వేగిరన్న, గవ రఘునాయకులు, ఆరవాలరాజు, కె. వెంకటస్వామి పభృతి నాయకులు అనేకమంది కార్యకర్తల సహకారంతో యీ నియోజకవర్గంలో కాంగ్రెసు ఎన్నికల (ప్రచారం నిర్వహిస్తున్నారు. సర్వజన దళంవారు అంకపాలెం, ములుగలంపల్లి జగన్నాథపురం, మలకపల్లి వగైరా గ్రామాలలో కాంగ్రెసు అనుకూల (ప్రచారంచెస్తు బుర్రకథలు చెప్పారు.

### ఆలంపురం నియోజకవర్గం అభ్యర్థులు

తాడేపల్లిగూడెం, నవంబరు 14: మద్రాసు శాసన సభకు ఆలంపురం నియోజకవర్గంనుంచి తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. వీరు ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షులు. ఆంధ్ర కాంగ్రెసు సంఘంలోను, అఖిల భారత కాంగ్రెసు సంఘంలోనూ సభ్యులు. తాడేపల్లిగూడెంతాలూకా కాంగ్రెసు అధ్యక్షులు గూడా. వీరిని కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించినందుకు, డా॥ యస్. ఆర్. అప్పిరెడ్డిగారు హర్షం వ్యక్తపరిస్తూ, వీరిని గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజాపార్టీ అభ్యర్థిగా పసల సూర్యనారాయణ

## ఎన్నికలవల్ల పి. సి. సి. కి వచ్చే ఆదాయం

విజయవాడ, నవంబరు 15: అభ్యర్థిత్వ దరఖాస్తుల రూపంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంస్థానికి 76 వేల రూ॥ ల ఆదాయం లభించింది. ఇదిగాక, కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయింపబడిన వారినుండి డిపాజిట్ల రూపేణా 78 వేల రూ॥ లు రాగలదు. షెడ్యూల్డుజాతుల అభ్యర్థులకు (ప్రత్యేకంగా కొంతవిడుదుపాయం చూపబడుతోంది. అభ్యర్థిత్వం కావలసినవారు దరఖాస్తుతో, రాష్ట్ర శాసనసభకైతే 100/-లు. (ప్రజాసభకైతే 250/-లు దరఖాస్తురుసుం పంపవలెను. అభ్యర్థిగా నిర్ణయింపబడిన వారు రాష్ట్ర శాసనసభకైతే 400/- (ప్రజా సభకైతే 750/- అంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు డిపాజిట్ కట్టవలెను.

రాష్ట్ర శాసనసభలో ఆంధ్ర ప్రాంతాని కున్న 143 స్థానాలలోనూ 131 స్థానాలకు, (ప్రజాసభలోని 28 స్థానాలలో 26 స్థానాలకు ఎ. పి. సి. సి అభ్యర్థులను నిర్ణయించింది. పోగా శాసనసభ 12 స్థానాలకు, (ప్రజాసభ 2 స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం జరిగాల్సివున్నది. 'పి. టి. ఐ.

రావుగారు పోటీచేస్తున్నారు. సభ్యత్వ గంగిరాజు (హరిజన్) స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

తాడేపల్లిగూడెంనియోజకవర్గంలో, చింతలపాటి సీతారామ వరప్రసాద్ కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వీరు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యులుగాను, గోదావరి జిల్లాబోర్డు సంఘ సభ్యులుగాను, జిల్లా ఇరిగేషన్ సలహా సంఘ సభ్యులుగాను ఉన్నారు. ఇంకా అనేక (ప్రజా సంస్థలలో వీరికి సభ్యత్వం ఉన్నవి. (ప్రజాపార్టీ తరపున కె. వి. కృష్ణారావుగారు, స్వతంత్ర అభ్యర్థిగా అట్టూరి రాఘవరావుగారు పోటీ చేస్తున్నారు.

### అప్పికట్ల జోసెఫ్ రాజీనామా

విజయవాడ, నవంబరు 15: (ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు అప్పికట్ల జోసెఫ్ కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు, విజయవాడ నియోజకవర్గంనుంచి, కూలీ (ప్రతినిధి గా (ప్రజా సభ స్థానానికి పోటీచేయ నిశ్చయించినట్లు క్రిస్టియన్ యువజన సంఘ అధ్యక్షుడు జె. శిఖామణి తెలుపుతున్నారు.

### వల్లివీడు రాజారెడ్డి రాజీనామా

చిత్తూరు, నవంబరు 16: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యుడు వల్లివీడు రాజారెడ్డిగారు కాంగ్రెసు నుండి రాజీనామాచేశారు. వీరు చంద్రగిరి నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయ నున్నట్లు తెలుస్తున్నది.

నిడదవోలు, నవంబరు 14: కొవ్వూరు తాలూకా మాజీ కాంగ్రెసు అధ్యక్షులు (శీ పరమారిశెట్టి లక్ష్మీపతి రావుగారు తమకు కాంగ్రెసులో (ప్రాథమిక సభ్యత్వము పోగా అన్ని హోదాలకు, రాజీనామానిచ్చి కమ్యూనిస్టుపార్టీలో చేరారు.

స్వామి జ్ఞానాయణానంద సరస్వతి (కర్నూలు) గారు కాంగ్రెసు నుంచి రాజీనామా యిచ్చారు. (ప్రజాపార్టీ తరపున నందికొట్కూరు నియోజకవర్గంనుండి మద్రాసు శాసనసభకు పోటీచేయ సిద్ధంగా ఉన్నానని (ప్రకాశంగారికి లేఖ వ్రాశారు.

రాజంపేట తాలూకా కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు వి. బుడ్డయ్య నాయుడు (కూటమివారిపల్లె) గారు కాంగ్రెసులో, (ప్రాథమిక సభ్యత్వం సహా అన్ని పదవులకు రాజీనామా యిచ్చారు.

విజయవాడ పట్టణ కాంగ్రెసు సంఘ సభ్యుడు ఆత్మకూరి గోపాలరావుగారు కాంగ్రెసు నుండి రాజీనామా యిచ్చారు.

### స్వతంత్ర అభ్యర్థులు

చిలకలూరిపేట నియోజక వర్గం నుంచి, రాష్ట్ర శాసన సభకు, కొప్పరావూరి సత్యనారాయణగారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘ మాజీ సభ్యులు కొంపెల గోపాలకృష్ణగారు కాంగ్రెసునుండి రాజీనామా యిచ్చి, తుని నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా రాష్ట్ర శాసన సభకు పోటీచేయ నిశ్చయించారు.

### ప. గోదావరి జిల్లా వెనుకబడిన జాతుల అభ్యర్థులు

ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల సంఘ సభ్యులు (ప్రకారం ప. గో. జిల్లా వెనుకబడిన జాతుల సంఘము తిరుపున మద్రాసు రాష్ట్ర శాసనసభ స్థానములకు పోటీ చేయుటకు యీదుపవారిని అభ్యర్థులుగా నియమించడ మైనది.

ఉండి-శ్రీ కట్టా వీరాస్వామి. భీమవరం-పిడికిలి కాలు పత్యాలందను. నరసాపురం-గుడాల రామారావు. పెనుగొండ-కడలి వీరదాసు కొవ్వూరు-యోలుగంటి ముపలయ్య. తిణుకు-రాయల శ్రీ రామమూర్తి. తాడేపల్లిగూడెం-పెనగ పెంటయ్య మిగతా నియోజక వర్గములకు తిరువాటి (ప్రకటింప బడును.

ఏలూరు నుంచి పార్లమెంటు స్థానానికి వెడితారు.

## మరికొన్ని నామినేషన్లు

ఈ దిగువ పేర్కొన్న పాను ఆయా పార్టీల అభ్యర్థులుగాను స్వతంత్రులుగాను తిమ నామినేషన్లు దాఖలు చేశారు.

### బళ్లారి జిల్లా

హోసపేట: (రా. శా.) శ్రీ నాగన్నగౌడు (కాం.) కొరిశెట్టి సంబన్న (స్వ.)

### అనంతపురంజిల్లా

ధరిపరం: (రా. శా.) శ్రీ జి. [illegible]రెడ్డి (ఎం. ఎల్. సి.) (కాం).

### చిత్తూరు జిల్లా

పలమనేరు: శ్రీ యల్. సుందర రాజయ్యంగారు (సో.)

### కర్నూలు జిల్లా

కర్నూలు: (ప్రజాసభ) శ్రీ పి. డి. తిలకం గారెడి (కాం).

### నెల్లూరు జిల్లా

నెల్లూరు దక్షిణం: (రి) (ప్రజాసభ) శ్రీ వి. పి. కేశవరావు.

కందుకూరు: (రా. శా.) శ్రీ దీవి కొండయ్య చౌదరి ((ప్రజాపార్టీ)

కనిగిరి: (రా. శా.) శ్రీ చిమట రామారావు ((ప్రజాపార్టీ).

### గుంటూరుజిల్లా

చీరాల: (రా. శా.) శ్రీ యల్. రామసుబ్బారావు (స్వ).

### తూర్పు గోదావరి

రాజమండ్రి: (రా. శా.) శ్రీ మజ్జూరి అప్పలాచార్యయ్య (సో) శ్రీ చోరగుడి వెంకటకృష్ణారావు (స్వ) శ్రీ కె. లింగరాజు (కిసాన్ మజ్ దూర్).

బూరుగుపూడి: శ్రీ నిరుకొండ రామారావు (స్వ).

### మద్రాసు నగరం చెంగల్పట్టు

### నామినేషన్లు

మద్రాసు, నవంబరు 17: మద్రాసు నగరంలో రిటర్నింగ్ ఆఫీసర్ల వద్ద ఈ క్రిందివారుకూడా నిన్న నామినేషన్లు దాఖలు చేశారు.

పెరంబూరు-ఎస్. పళనిస్వామి పిళ్ళై (సోషలిస్టు), చూళై-ఎస్ సి. సి. ఆంథోనిపిళ్ళై, (సోషలిస్టు), ఎం. దామోదరం నాయుడు (జస్టిస్ పార్టీ), ఎస్ తిణికౌతలం చెట్టి (స్వతంత్ర).

చెంగల్పట్టు కలెక్టరు ఆర్. పోటీశ్వరరావుగారి సమక్షాన (ప్రజాప్రతినిధి సభకు నిన్న కాంగ్రెసు అభ్యర్థి డి. వి. అలగేశన్, పి. శ్రీనివాసన్ (రిపబ్లికన్) గారలు నామినేషనులు దాఖలు చేశారు. ఎస్. శివరాజ్ గారు (రి) పి. వసేశెనుగారలు (కాంగ్రెసు) తిరువళ్ళూరు నియోజకవర్గం నుంచి (ప్రజాప్రతినిధి సభకు పోటీ చేయడానికి నామినేషను దాఖలు చేశారు.

మద్రాసు (ప్రభుత్వ (గామోద్ధరణ మంత్రి వి. పరమేశ్వరనుగారు మధురాంతకం నియోజకవర్గంనుంచి నిన్న జాతుల స్థానంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయడానికి నిన్న రిటర్నింగు ఆఫీసరు ఎం. వి. వెంకటేశ్వరరావుగారి సమక్షాన నామినేషను దాఖలు చేశారు.

### గంజాం జిల్లాలో నామినేషన్ ఉపసంహరణ

బరంపురం: నవంబరు 17: బరంపురం దక్షిణ నియోజకవర్గం నుంచి (ప్రజాసభకు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేసిన, దిగంబరరావ్ నామినేషన్ ఉపసంహరించుకొనుటకు అనుమతించాల్సిందిగా ఛత్రపూరులో రిటర్నింగ్ ఆఫీసరుకు గంజాం జిల్లా కలెక్టరు అర్జీ పెట్టుకొన్నాడు. ఛత్రపూర్ నియోజకవర్గంనుంచి రాష్ట్రశాసన సభకు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్‌లు దాఖలుచేసి శ్రీనివాస కవిరత్న, డా॥ పాళశాటి జగన్నాథరావు గారలు ఛత్రపూరు రిటర్నింగు ఆఫీసర్ ఛత్రపూరు (డివిజనల్ ఆఫీసర్) గారి యెదుట అర్జీ పెట్టారు.

దీనుక వారు గూడా నామినేషన్ల ఉపసంహారానికి బరంపురం సబ్ కలెక్టరు (రిటర్నింగు ఆఫీసరు) గారికి అర్జీలు పెట్టుకొన్నారు.

బరంపురం నియోజకవర్గం: రాష్ట్ర శాసన సభ స్థానం: విజయచంద్రదాస్ (కమ్యూనిస్టు) రిజర్వుడు స్థానం, చంద్రదాసు, పర్లాకిమిడి నియోజకవర్గం, బలరామ పండా (ఫా. బాల్) పాళశాటి నారాయణరావు, దాశేళు కొంతారావు పట్నాయిక్, డా॥ బలభద్ర మిశ్రా (స్వతంత్రులు ఛత్రపూర్ నియోజకవర్గం భువనేశ్వరపాధి సింగారి అప్పన్న (స్వతంత్రులు) (స్వ. వి)

### కాశేశ్వరరావుగారికి (ప్రజాపార్టీ అభ్యర్థిత్వం?

విజయవాడ, నవంబరు 17. స్థానిక న్యాయవాది సంఘాధ్యక్షుడు డి. శేషాద్రిశాస్త్రి, రాష్ట్రస్థాపకసంఘ కార్యదర్శి జమిందర్ల గోపాలరావు, ఉప్పలూరు వెంకటకృష్ణయ్యగారలు (ప్రకాశంగారిని కలుసుకొని, రాష్ట్రశాసన సభకు డా. దలపతిరావుగారి స్థానే (ప్రజాపార్టీ అభ్యర్థిగా అయ్యదేవర కాశేశ్వరరావుగారిని పెట్టవలసిందిగా అర్థించారు. (ప్రకాశంగారు బహుశః కాశేశ్వరరావుగారిని అభ్యర్థిగా తీసుకోవచ్చునని తెలుస్తున్నది.

తెనాలి, నవంబరు 16: ఆంధ్రజనయత్ ఉల్ ఉలేమా హింద్ సంఘసభ యిదట రామా టాకీస్‌లో అబ్దుల్ రజాక్ సాహెబ్‌గారి అధ్యక్షతన జరిగింది.

వచ్చే ఎన్నికలలో తమ కర్తవ్యాన్ని నిర్ణయించుకోవడానికి, గుంటూరు జిల్లాలో ఉ సంఘ శాఖలను ఏర్పాటు చేయడానికి, ఆంధ్రజనయత్ ఉల్ ఉలేమామహాసభకు ఈ నెల 28న ఇచ్చట జరుపుటకు తీర్మానించారు. స్వ. వి.

## శాసనసభ్యులు కాదలచినవారు

### వివిధ పార్టీల అభ్యర్థులు

మద్రాసు, నవంబరు 18: ముస్లిం లీగు కేంద్ర పార్లమెంటరీ బోర్డు రానున్న ఎన్నికలకు ఈ క్రిందివారిని అభ్యర్థులుగా నిర్ణయించింది.

ముస్లింలీగు టిక్కెటు మహబూబ్ అసెంబ్లీ: (1) జనాబ్ హాజీమహీన్ ఫర్నూజ్ సాహెబ్ యం. యల్. ఎ. కౌసర్‌గోడ్ (ద. కేవరా) (2) జా॥ పెదామహుస్సేన్ పందాల్ (కర్నూల్ జిల్లా.)

ముస్లింలీగు బలపరచే స్వతంత్ర అభ్యర్థులు:—

(ప్రజాప్రతినిధి సభ: యస్. యం. అన్వర్ యం. యల్. ఎ; కె. టి. అహమ్మద్ ఇబ్రహీం; కె. విశ్వనాథన్; కె. యస్. సుబ్రహ్మణ్య అయ్యర్; చింతా సుబ్బారావు నాయుడు (కాకినాడ.)

మద్రాసు అసెంబ్లీ: హెచ్. హెచ్. మహ్మద్, యం. సి. అబ్దుల్లా బట్టీ; ఎ. వి. కోయముసా హాజీ; టి. టి. పి. కున్ని పాకర్; శ్రీ ఉమామహేశ్వర అయ్యర్; వి. ఆర్. రామనాథ అయ్యర్; కె. రామకృష్ణన్; ఎస్. స్వయం (ప్రకాశం; జ జాబ్ ఎల్. సుబైక యార్; వి. కె. జమాలీ యం.

## నెహ్రూ వైదేశిక విధాన ప్రశంస

### నగరంలో జన్మదినోత్సవ అభినందనసభ

మదరాసు, నవంబరు 15: పండిట్ నెహ్రూ అవలంబిస్తూవున్న తటస్థ వైదేశిక విధానంవల్ల ఇండియా ప్రపంచ రాజ్యాలలో మన్నన స్థానం పొందగల్గిందని డా॥ పి. సుబ్బరాయన్ నిన్న సాయంత్రం కరెనేహాల్లో మైలాపూర్ అకౌడెమీ వారు జరిపిన నెహ్రూ జన్మదినోత్సవసభలో ప్రసంగిస్తూ అన్నారు.

సభకు న్యా॥ పి. సత్యనారాయణ రావుగారు అధ్యక్షతి వహించారు.

డా॥ సుబ్బరాయన్ శ్రీ కె. ఎస్. విశ్వనాథన్ బహూకరించిన నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

కనూరి శారదగారి ప్రార్థన అనంతరం డా॥ టి. యస్. తిరుమూర్తిగారు సభికులకు స్వాగతమిచ్చారు.

శ్రీ పి. సత్యనారాయణ రావుగారు మాట్లాడుతూ నెహ్రూలో ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతులు మమేకమయ్యాయని, వారు ప్రపంచంలో ఇండియాకు ఉత్కృష్టస్థానం కల్పించారన్నారు.

శ్రీ ఎ. జి. వెంకటాచారిగారి ఉపన్యాసం అయినతరువాత న్యాయమూర్తి వక్తృత్వ సంగీతపోటీలో నెగ్గినవారికి బహుమతులను పంచారు. శ్రీ యస్. ఎస్. మణిగారు అభినందనలు తెలిపారు.

## మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు సంఘం

పండిట్ నెహ్రూ 62 వ జన్మదినోత్సవ సందర్భమున మదరాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు సంఘంవారు సభచేసి పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. సభకు శ్రీ పి. వి. రామారావు గుప్తగారు అధ్యక్షతి వహించారు.

## చిత్తూరుజిల్లా గ్రామాలకు విద్యుత్ సప్లయి

మదరాసు, నవంబర్ 17: ప్రభుత్వ ఆర్థికస్థాయిసంఘం 15 వ తేదీన సమావేశమై చిత్తూరుజిల్లా కొత్తకోట, అన్నాపురం గ్రామాలకు వ్యవసాయం నిమిత్తం పెటూరునుండి విద్యుచ్ఛక్తిని సప్లయిచేయు ప్రణాళికను మంజూరు చేశారు. ఇందుకు 2.3 లక్షలు అంచనా వేయబడింది.

చిందిగిరి తాలూకా భీమవరం, ముగోళ్ గ్రామాలకు కూడా విద్యుత్ సప్లయినిమిత్తం రు 3.49 లక్షలు మంజూరు చేశారు.

ఇదేగాక ఆర్థిక స్థాయిసంఘంవారు ~~[illegible]~~ విద్యుత్ సప్లయి విస్తృత ప్రణాళికలను మంజూరుచేశారు.

## నీటి సప్లయి తగ్గింపు: కమిషనర్ విజ్ఞప్తి

మదరాసు, నవంబరు 14: నగరంలో నీటి సప్లయిని నవంబరు 16 నుండి రోజుకు 15 మిలియన్ గాలనుల నుండి 13 మిలియన్ గాలనులకు తగ్గించుటకు కార్పరేషన్ అధికారులు నిశ్చయించారు.

ప్రస్తుతపు సూచనలను బట్టి నీటి సప్లయి సరిగాలేని ఎడల సప్లయి డిశెంబరు 1 నుండి అయిదో, లేక ఆరు మిలియను గాలనులకు తగ్గించేటట్లు కనిపిస్తోంది.

కమిషనర్ ఒక ప్రకటనచేస్తూ ఇల్లా అన్నారు: 1951లో నవంబరు 14 వరకు రెడ్‌హిల్సు ఏరియాలో 18.52 అంగుళాల వాన కురిసింది. ఇది మామూలుగా పడేవలసిన దానికన్న చాల తక్కువ. అక్టోబరు-నవంబరులో వుండవలసిన ఈశాన్యవానలు కూడ చాలబీదగా వున్నాయి. ఇప్పుడు పడ్డ వానలవల్ల నీరు ఏమీ అందలేదు. కార్పరేషన్ కవున్సిల్ నిర్మయాను గుణంగా నగరములో నీటి సప్లయిని రోజుకు 15 మి. గాలనులనుండి 13 మి. గాలనులకు తగ్గించుటకు నిశ్చయించబడింది. జరిమిలా క్రమేపీ తగ్గిస్తూ డిశెంబరు 1 నుండి 5 లేక 6 మిలియనులు నీరు ఇచ్చుటకు నిశ్చయించబడింది. కనుక ప్రజలు త్రాగేందుకు పంపునీరు వాడుకొని ఇతరపనులకు నూతనీరు వాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## మద్రాసు నీటి సరఫరా

మద్రాసు, నవంబరు 16: పట్టణంలో వాడుకొన్న నేడు 15 మిలియన్ గాలన్లనుండి 13 మిలియన్ గాలన్లకు తగ్గించారు. వాటర్ వర్క్సు ఇంజనీరు నేడు చోళవరం, పోర్టులాయర్ నదిని పరిశీలించారు. ఈ నదిపడ్డువ పంపింగ్ పెట్టులు ఏర్పరిస్తే రోజుకు 4 మిండలు రి లక్షల గాలన్ల నీరు లభ్యంకాగలదు. ఇక్కడ పంపింగ్ పెట్టులు అమర్చటానికి ప్రభుత్వం అనుమోదించింది. రెడ్‌హిల్స్ చెరువులో నేటి నీటి మట్టం 29.80 అడుగులు.

## మిల్లులకు అదనపు మరకయస్థ

మద్రాసు, నవంబరు 15: చేనెత పరిశ్రమ దెబ్బతినదని ప్రభుత్వానికి తోచిన సందర్భంలో ప్రతి మిల్లులోని ఒక్కొక్క మగ్గానికి 40 చొప్పున నూరకరుగుట్లు ప్రభుత్వం యీయవచ్చునని అభివృద్ధిశాఖ కార్యదర్శి లోబో ప్రభు నేడు తెలిపారు. తియాగైవనూలులో పగానికి సగం కేశం మొత్తం మీద పంపిణీకి గాను కేంద్రనూలు 'బ్రాంచు'కు వప్పగింత పెట్టడానికి మిల్లులు అంగీకరిస్తే యీ మరకగుట్టు లగాయతూ జరుగుతుందని ఆయన విస్పష్టం చేశారు.

## భారత విమాన బలాల సామర్థ్యం

మదరాసు, నవంబరు 17: రాయల్ విమానదళానికు చెందిన విమానయాన పరిశీలన సంఘాధ్యక్షులు భారతి విమానబల సామర్థ్యం ఏ ఇతర దేశం యొక్క విమానబల సామర్థ్యానికి తీసిపోదని తెలతో అన్నట్లు నిన్న ఆదివారం ఒక ప్రకటనచేస్తూ భారతి విమానబల ప్రధానసేనాని ఎయిర్ మార్షల్ సర్ ఎల్లా చాప్‌మన్ పల్లడించారు.

ఇంతకుముందు వున్న విమాన బలాన్ని పటిష్టం చేసుకోవాలన్న విధానాన్ని అనుసరించినట్లు న్నూ అది పూర్తి అయి విమానబలాభివృద్ధికి ఇప్పుడు ప్రయత్నం జరుగుతోందని ఆయన చెప్పారు.

భారతి విమానబలాన్ని గూర్చి చెప్పవలసిన మరో ముఖ్య విషయం అందులో కనిపిస్తూవున్న ఏకమత్యిభావమనీ, ఈ విషయం తాను మెచ్చుకోలుకోసం చెపుతున్నదిగాదని ఆయన అన్నారు. అయితే కొన్ని అల్పలోపాలుకూడా లేకపోలేదు. విమానయాన సందర్భంలో ప్రమాదాలు పూర్వమంతే ఎక్కువగా లేకపోయినా కొద్దిగా నన్నా వున్నాయని చెప్పక తప్పదు. యీ ప్రమాదాలు మరింత తగ్గేటట్లు చూడవలసివుందని ఆయన హెచ్చరించారు.

సర్ చాప్‌మన్ ఇవ్వాళే ఉదయం తాంబరంలో వైనికశాఖీయదినం స్వీకరించి కోయంబుత్తూరుకు బయలుదేరి వెళ్లారు.

## సిటీ బస్ సర్వీసు

మదరాసు, నవంబరు 13: నవంబరు ఆఖరుకు ఇంకో 8 పెట్రోలు బస్సులు నగర రోడ్లమీద తిరుగతాయని మరో 22 డిశెంబరు రెండవ వారంలోనో మూడవ వారంలోనో వసాయని ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు చెప్పారు. డీజిల్ బస్సులు వచ్చేందుకు మరి కొంతకాలంపట్టుతుందని కూడా మంత్రిగారన్నారు.

## పెట్టిచాకిరీ రద్దు

మదరాసు, నవంబరు 14: పెట్టిచాకిరీ రద్దుకు వీలుగ అవసరమైన చర్యలన్నింటినీ ప్రభుత్వంవారు తీసుకొనియున్నారని ఇంకనూ అవధ్రువమగు చర్యలు తీసుకొనేనిమిత్తం భోంట్లా జరుగుతోందని ప్రభుత్వంవారు నేడు ఒక ప్రకటన చేశారు.

## పెట్రోలు వాడకం

మదరాసు, నవంబరు 15: రేషనింగ్ తీసివేసిన తరువాతి మదరాసు రాష్ట్రంలో పెట్రోలు వాడకం గెట్టింపు అయింది. 1951 లో ఒక్క డిస్ట్రిబ్యూటరే 34 లక్షల గాలనులకు బదులు 56 లక్షల గాలనులు సప్లయి చేశారు.

## డ. భారత ఉపాధ్యాయుల సంఘ సభ్యత్వం

మదరాసు, నవంబరు 15: స్థానిక సంస్థలు, ప్రభుత్వ పాఠశాలల్లో పని చేయు ఉపాధ్యాయులు ఉద్యోగ నిబంధనలకు భంగంలేకుండా పై అధికారుల అనుమతితో డ. భా. ఉపాధ్యాయుల సంఘంలో సభ్యులుగా చేరవచ్చునని కొత్తగ వుత్తర్వు జారీచేశారు.

## లయోలా కాలేజివద్ద మైదానంలో స్త్రీ శవం

మద్రాసు, నవంబరు 16: లయోలా కాలేజీ సమీపంలోవున్న పుష్పవనగారు మైదానంలో నేడు 35 ఏండ్ల వయస్సున్న స్త్రీ శవం కనుపించింది. మరి ఏ విధమైన వివరాలు తెలియలేదు.

## జౌమనివారణ కృషి

మదరాసు, నవంబరు 12: జౌమనివారణపనుల నిమిత్తం ప్రభుత్వం సంగల్పట్టు జిల్లాబోర్డుకు రు. 307277 లు మంజూరు చేసింది. గ్రామరస్తాల మరమ్మతుల నిమిత్తం రు. 2500 లు కూడా మంజూరు చేశారు.

పాలకోల్లులో పి. డబ్ల్యు. డి. సెక్షన్ ఆఫీసుగా వుంటున్న శ్రీ సి. హెచ్. వంకటేశ్వరరావును డివిజినల్ ఇంజనీర్ ట్రిబ్యునల్ శిక్షార్థం నియమించి నిర్బంధంగా పింఛనుఇచ్చి పంపివేశారు.

ఇతర ఇంజనీర్ హోదాలో మునిసిపలు ఇంజనీర్లను ఒక ప్రత్యేక సర్వీసుగ చేయుటకు ప్రభుత్వంవారు నిశ్చయించారు. వీరు స్థానికపాలనాశాఖ అజమాయిషీక్రింద వుంటారు.

88 సంల్ల సర్వీసు అనంతరం రిక్షాకార అవుతున్న శ్రీ ఎం. పి. శేషాచారి గౌరవార్థం పశ్చిమ రైల్వే చీఫ్ ఇంజినీర్ కార్యాలయసిబ్బంది అల్పాహారవిందు ఇచ్చారు. వారిని ప్రశంసిస్తూ పలువురు ప్రసంగించారు.

మదరాసు, నవంబరు 14: ఆరకు లోయలోని కొండజాతుల జీవన పరిస్థితులను చక్కచేయుటకు గాను శ్రీ జనాభ్యుదయ శాఖవారు అరకు లోయలో ఒక బ్రాంచి ఆఫీసును ఏర్పాటు చేశారు.

నగరంలో పనిచేయు పబ్ జడ్జీలకు ఇంటిపన్ను అలవెన్సుక్రింద 75 లకు మించి ఇవ్వకూడదని ప్రభుత్వంవారు నిర్ణయించారు.

అమెరికా ప్రచార శాఖవారు విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయానికి చెందిన బాల గ్రంథాలయానికి 252 పుస్తకాలను బహూకరించారు.

ప్రభుత్వంవారు జిల్లాలలోని పరిశ్రమలు వాణిజ్య శాఖను పునర్వ్యవస్థీకరించి 9 ఇన్‌స్పెక్టర్లు, 4 అప్రెంటిస్ ఇన్‌స్పెక్టర్లు 14 నరిని పరిశ్రమలు, వాణిజ్య ఆఫీసెంటు డైరెక్టర్లుగ నియమించుటకు అనుమతి ఇచ్చారు.

## 'తెలుగు ప్రధాన భాష కావాలి'

### గిండీకాలేజి సారస్వత సభ: విశ్వనాథవారి ఉద్బోధ

మద్రాసు, నవంబరు 13: "ఇంగ్లీషులో మనకు గ్రాంథికభాషే తెలుసు. ఎందుచేతో అది పాఠకజనంలో లేని భాషగనుక ఈ ఇంగ్లీషుభాష విద్యార్థులలో ఉంది. ఆ విద్యార్థులు తెనుగులో అల్లాంటి గ్రాంథికభాష నేరవకపోవటం మూలంగా వ్యావహారికి భాషావాదం ఉనికిలోకి వచ్చింది" అని గిండీ ఇంజనీరింగు కళాశాల ఆంధ్ర సాహిత్యంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు నిన్న సాయంత్రం వ్యావహారిక గ్రాంథిక భాషా స్వరూపాలను గూర్చి మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ సత్యనారాయణగారు ఇలా చెప్పారు: "గ్రామ్య శిష్టానికి సంస్కృతాలంకార గ్రంథాలలో అసభ్యమని అర్థము. నన్నయగారు అపభ్రంశం గ్రామ్యం అన్నారు. ఎందుకన్నారంటే-సంస్కృతిభాష దృష్ట్యా ప్రాకృతులు అపభ్రంశాలు. ప్రాకృతి భాషలు గ్రంథస్థాలు అయినవాయి. వాటికి అపభ్రంశత్వం పోయింది. అట్లాగే ఆంధ్రభాష అపభ్రంశం. దానికి గ్రంథస్థత్వం పఠించాల్సి వచ్చిప్పటికి అందులో శిష్టవ్యవహారం కాని భాష అపభ్రంశం కావలసి వచ్చింది. అందుచేత నూతింపవలసి వచ్చింది. ఏ దేశంలో అయినా సరే శిష్టవ్యవహారమైన భాష వేరు. సామాన్యజనం. వాడేభాష వేరు."

"మనం అందరమూ ఇంగ్లీషు పండితులము. ఇంగ్లీషులో మాట్లాడుతున్నాం. వ్రాస్తున్నాం. ఇదంతా గ్రంథస్థ భాషగాని వ్యావహారికం కాదు. ఇంగ్లండులో వాడే వ్యవహారభాషలో ఒక పుస్తకం వ్రాసే మనకు తెలియనే తెలియదు. ఇంగ్లీషుభాష మనదేశంలో పాఠకజనమూ, రైతులూ, రిక్షాలు తోలేవాళ్లూ, బండ్లు తోలేవాళ్లూ, పాఠకపుజనమూ-వీళ్లకు రానేరాదు. వాళ్లకుకూడా ఇంగ్లీషుభాష వస్తే అప్పుడు ఇంగ్లీషుభాష ఈ దేశంలో ఏమౌతుంది?

"ఇప్పుడు మనం వాడే ఇంగ్లీషు శిష్ట వ్యవహారమైతే వాళ్లు వాడేది వ్యావహారిక మౌతుంది. ఈ తేడా ఎప్పుడూ ఉంటుంది. ఇంగ్లండులోనూ ఉంది. ఇతర దేశాలలోనూ ఉంటుంది. అటువంటి సందర్భంలో మనకు వాడుకభాష ప్రధానమా? గ్రాంథిక భాష ప్రధానమా?"

"దేనికి ప్రధానమంటే— గ్రంథ రచనకు అని సమాధానం. ఇంకొక విషయం చూడండి! ఈ వ్యావహారిక భాష గ్రంథాల్లో పూర్వం ఎందుకు లేదు? కొన్ని వ్యాఖ్యాన గ్రంథాలలో ఉన్నదే అని శ్రీ గిడుగువారి వాదం. నేను కాదనను. వారి నేది వ్యాఖ్యాన గ్రంథాలు. అసలు కావ్యాలు కావు. వారు అనేక కావ్యాలలోంచి కొన్ని వాడుకభాషా పదాలు చూపించారు. ఆ పదాలు ఉన్నంతి మాత్రంచేత వ్యావహారిక భాష అవుతుందా? పదాలను ఆశ్రయించి అవుతుందా? వాక్యముయొక్క పాటనుబట్టి అవుతుందా? గ్రంథంలో అయినా వ్యవహారంలో అయినా వాక్యరచన ఒకటే మాస్తరుగా ఉంటుంది."

"కావ్య భాష గుణ సామగ్రి, ధ్వని విశేషాలు, అలంకారాలు మొదలైన వాటిని చొప్పించటంచేత ఒక ఉదాత్తత, రసాభిముఖ్యం కల్పించేందుకు ఏర్పడి ఉందిగాని నిజానికి వ్యావహారికంకంటె భిన్నంకాదు. ఈ రసాస్వం తెలియకపోతే రస స్వరూపం తెలియదు. రస స్వరూపం తెలియకపోతే కావ్యానికి ప్రయోజనంలేదు.

ఇంగ్లీషువాళ్లు వచ్చినప్పటినుంచీ మన పాఠశాలల్లో తెలుగుకు ప్రాముఖ్యం పోయింది. అక్కడ నల్లి చస్తే ఇక్కడ నల్లి చావటంగా పాఠ్య గ్రంథాలు ఉన్నాయి. తెనుగు ఎవరికీ కూడా లేదు. అంటే గ్రాంథికమైన తెనుగు. మనకు ఇంగ్లీషు వచ్చునంటే గ్రాంథికమైన ఇంగ్లీషువచ్చు. ఇంగ్లీషు ఎట్లా వచ్చునో, తెనుగు అట్లావస్తే పుస్తకాలు అందరికీ అర్థం కావాలి అనే ఈ వాటి వివాదం పుట్టగు. ఇంగ్లీషు భాషకు సంబంధించినంతవరకు ఈ వివాదం లేదుగా దేశంలో.

తెనుగు ప్రధానభాష కావాలి. ఇంగ్లీషు రాజకీయ భాషైతే వాకు అభ్యంతరంలేదు. ఆ ఇంగ్లీషులో మనం కవులను చదవక్కరేదు. ఆ భాషలో ఉన్న సాగసులు తెలియక్కరేదు. పాశ్చాత్యులు అక్కరేదు. షాలియో, కీట్స్ కంపులాలయొక్క ప్రపత్తి అక్కరేదు. మనకు ఇంగ్లీషు అంతర్జాతీయ భాషగా వాడుకోవాలి. ఆ మాత్రం ఇంగ్లీషు మనకు వచ్చేందుకు గాంధీగారి రచనలుచాలు. ఆ మాస్తరుగా ఇంగ్లీషు చేసి మన తెనుగుకు ప్రాధాన్యం ఇచ్చుకుంటే ఈ గ్రాంథిక గ్రామ్యవాదం పోతుంది. దేశంలో చదువుకున్నవాళ్లూ అంటే మన తెనుగు కావ్యాలు గట్టిగా చదువుకున్నవాళ్లూ అని అర్థం వస్తుంది. ఏమి ఇంగ్లీషు కష్టపడి చదవటం లేదా? అల్లా తెనుగు కావ్యాలు చదవ కూడదా? ఇంగ్లీషులో ఎంతెంతకష్టమైన మాటలకు అర్థం తెలుసుకుంటున్నారే. మనభాషలో ఎందుకు తెలుసుకోకూడదు? ఇది గ్రాంథిక గ్రామ్య భాషావాదంయొక్క నిజమైన స్వరూపం. ఇది మనకు ఇంగ్లీషు చదువు చేసి పెట్టేసరికి దాన్ని మనవాళ్లు సరిగా అర్థం చేసుకోలేని స్థితి." అభినందనాలతో సభ ముగిసింది.

## ఆంధ్రవిద్యార్థి విజ్ఞాన సప్తాహ సభ

మదరాసు, నవంబరు 17: విద్యార్థులు ఈనాడు ఆంధ్రులలోని అనైక్యతను తొలగించుటకూ, సత్వర విశాలాంధ్ర స్థాపనకు కృషిచేయాలి. అని శ్రీమతి కడపు రామసుబ్బమ్మగారు నిన్న సాయంత్రం రసికరంజని సభలో జరిగిన తొమ్మిదవ ఆంధ్రవిద్యార్థి విజ్ఞానసమితి సంస్కృతి సప్తాహసభకు అధ్యక్షతి వహిస్తూ అన్నారు.

శ్రీ నిడదవోలు వంకటరావుగారు ప్రసంగిస్తూ తెలుగుభాషలో వున్నంతి సంగీతసాహిత్యం ఇతర భాషలలో దక్షిణ పాఠ్యపాఠ వారికి కీర్తనలు, క్షేత్రయ్యపదాలు, త్యాగరాజు కీర్తనలేగాక అనుమతిగా ఎన్నో కీర్తనలు వున్నాయనీ దీనిని నిబంధనగా సంగీతానికి తెలుగుభాషకు అవినాభావ సంబంధం వున్నట్లు గ్రహించవలసి వుంటుందన్నారు.

హాస్యవటకుడు శ్రీ కె. శివరావుగారు ఆంధ్రవిద్యార్థులు ఆంధ్రరాష్ట్ర సాధనకు కష్టపడి కృషి చేయాలన్నారు. సభికులు కోరగా శివరావుగారు "లైలా మజ్నూ"లో నుండి ఒక పాటను పాడారు.

తిరువాతి కుమారి సరస్వతిబాయిగారి నృత్యం, శ్రీ రాజేశ్వరరావుగారి గానం జరిగింది. గురువారం ఉదయం సాయంత్రం జరిగిన కార్యక్రమానికి న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డిగారు అధ్యక్షతవహించారు విద్యార్థులు స్వీయ సంస్కృతినే గాక ఇతర సంస్కృతులలోని ఉత్కృష్టతను తెలుసుకొని దానిని అలవర్చుకొనుట అవసరమని శ్రీ నంద్రారెడ్డిగారన్నారు.

శ్రీ పి. శ్రీనివాసాచార్యులుగారు ఉపన్యసిస్తూ సంస్కృతి, విజ్ఞానం గూర్చి ఉపన్యాసాలు ఇవ్వటం, వినటమేకాక ఆంధ్ర సంస్కృతికి ఆలవాలమైన అజంతా ఎల్లోరా గుహలకు వెళ్లి చూచి తెలుసుకోవాలని అన్నారు.

తిరువాతి సినిమా తారల ఫొటోలు, ఏకాంకిక నాటకాలు, నృత్యం, గాన ప్రదర్శనములు జరిగాయి. కార్యదర్శి అభినందనలతో కార్యక్రమం ముగిసింది.

# హైద్రాబాద్ వార్తలు

## మొహియుద్దీన్ అర్జీ కొట్టివేత

హైదరాబాదు, నవంబరు 16: కమ్యూనిస్టు అగ్రనాయకులు మక్దుం మొహియుద్దీన్ వేసుకొన్న హేబియస్ కార్పస్ అర్జీని హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచివారు నేడు కొట్టివేశారు. కిశోర్ ఈ తీర్పుతో సంతోషం కల్పించను కోవలసినంతటి కారణం తమకేగా కనబడడం లేదని న్యాయమూర్తులు నిర్ధారణ చేశారు.

## అర్జీ కొట్టివేత

హైదరాబాదు, నవంబరు 16: హైదరాబాదు సంస్థానంలో కమ్యూనిస్టుపార్టీపైఉన్న ఆంక్షను తొలగింపగోరుతూ వచ్చిన ఒక అర్జీని హైకోర్టు డివిజన్ బెంచివారు నేడుకొట్టివేశారు.

## వేరుశెనగ గడ్డివాములకు నిప్పు

గద్వాల, నవంబరు 9: ఈనెల 4-వ తేదీ రాత్రి గద్వాలకు చేగువలో ఉన్న బుగ్గయ్యగుడి వేరుశెనగవద్ద చాకలి కిష్టెల రామన్న అనేవారు వేరుశెనగ కట్టెకుప్పలకు (సుమారు 7 బండ్ల వేరుశెనగ) ఎవరో దుండగులు నిప్పుపెట్టారు. ఇలాగే అక్టోబరు 31 వ తేదీ నాడు అలంపూరు తాలూకా జల్లాపురం గ్రామంలో బి. పుల్లారెడ్డిగారి వేరుశెనగ వాములకు నిప్పంటించబడింది.

## నేరాల శాస్త్రనిపుణుడు

హైదరాబాదు, నవంబరు 13: నేరాల శాస్త్రంలో నిపుణుడు డాక్టర్ వాల్టర్ సి. రెక్లెస్ సంస్థాన ప్రభుత్వం వారి ఆహ్వానంమేరకు ఇవాళ ఉదయం బెంగుళూరునుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు. ఇక్కడ మూడుగోజు లుండదలచుకొన్నారు.

## మహబూబాబాదు

ఈ నెల 4-వ తేదీనాడు వీదుల పూసపల్లిలో కమ్యూనిస్టు వ్యవస్థాపకుడు ఒకేగా అతనికీ పోలీసులకూ కొంత సంఘర్షణ జరిగింది. చివరకతడు అతని సోదరుడూ కూడా కాల్పులకు గురియైనారు. ఇతని కోసమై పోలీసులు చాలామందిగా నలుమూలలా గాలిస్తున్నారు.

మహబూబాబాద్ తాలూకా గ్రామోద్యోగులసభ వరంగల్లు జిల్లా కలెక్టరుఅధ్యక్షతిను జరిగింది. అధికారులు, గ్రామోద్యోగులు చాలామంది యీ సభలో పాల్గొన్నారు. గ్రామోద్యోగుల స్థితిగతులను, కష్టనిష్ఠురాలను గురించి పలువురు ప్రసంగించారు.

## మధ్యప్రదేశ్ బియ్యం

నాగపూరు, నవంబరు 13: ఇదివరకే తర్లింపబడిన 2 వేల టన్నులకు తోడు ఇంకొక టన్ను బియ్యం మధ్యప్రదేశ్ ప్రభుత్వంవారు హైదరాబాదుకు విడుదలచేశారు. ఈ కొత్త కోటాకూడ త్వరలోనే తర్లింపబడుతుంది.

---

కూడదా? ఇంగ్లీషులో ఎంతెంతకష్టమైన మాటలకు అర్థం తెలుసుకుంటున్నారే. మనభాషలో ఎందుకు తెలుసుకోకూడదు? ఇది గ్రాంథిక గ్రామ్యభాషావాదంయొక్క నిజమైన స్వరూపం. ఇది మనకు ఇంగ్లీషు చదువు చేసి పెట్టినపని దాన్ని మనవాళ్లు సరిగా అర్థం చేసుకోలేని స్థితి." అభినందనాలతో సభ ముగిసింది.

## ఆంధ్రవిద్యార్థి విజ్ఞాన సప్తాహ సభ

మదరాసు, నవంబరు 17: విద్యార్థులు ఈనాడు ఆంధ్రులలోని అనైక్యతను తొలగించుటకూ, సత్వర విశాలాంధ్ర స్థాపనకు కృషిచేయాలి. అని శ్రీమతి కడపు రామసుబ్బమ్మగారు నిన్న సాయంత్రం రసికరంజని సభలో జరిగిన తొమ్మిదవ ఆంధ్రవిద్యార్థి విజ్ఞానసమితి సంస్కృతి సప్తాహసభకు అధ్యక్షతి వహిస్తూ అన్నారు.

శ్రీ నిడదవోలు వంకటరావుగారు ప్రసంగిస్తూ తెలుగుభాషలో వున్నంతి సంగీతసాహిత్యం ఇతర భాషలలో దక్షిణ పాఠ్యపాఠ వారికి కీర్తనలు, క్షేత్రయ్యపదాలు, త్యాగరాజు కీర్తనలేగాక అనుమతిగా ఎన్నో కీర్తనలు వున్నాయనీ దీనిని నిబంధనగా సంగీతానికి తెలుగుభాషకు అవినాభావ సంబంధం వున్నట్లు గ్రహించవలసి వుంటుందన్నారు.

హాస్యవటకుడు శ్రీ కె. శివరావుగారు ఆంధ్రవిద్యార్థులు ఆంధ్రరాష్ట్ర సాధనకు కష్టపడి కృషి చేయాలన్నారు. సభికులు కోరగా శివరావుగారు "లైలా మజ్నూ"లో నుండి ఒక పాటను పాడారు.

తిరువాతి కుమారి సరస్వతిబాయిగారి నృత్యం, శ్రీ రాజేశ్వరరావుగారి గానం జరిగింది. గురువారం ఉదయం సాయంత్రం జరిగిన కార్యక్రమానికి న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డిగారు అధ్యక్షతివహించారు విద్యార్థులు స్వీయ సంస్కృతినే గాక ఇతర సంస్కృతులలోని ఉత్కృష్టతను తెలుసుకొని దానిని అలవర్చుకొనుట అవసరమని శ్రీ నంద్రారెడ్డిగారన్నారు.

శ్రీ పి. శ్రీనివాసాచార్యులుగారు ఉపన్యసిస్తూ సంస్కృతి, విజ్ఞానం గూర్చి ఉపన్యాసాలు ఇవ్వటం, వినటమేకాక ఆంధ్ర సంస్కృతికి ఆలవాలమైన అజంతా ఎల్లోరా గుహలకు వెళ్లి చూచి తెలుసుకోవాలని అన్నారు.

తిరువాతి సినిమా తారల ఫొటోలు, ఏకాంకిక నాటకాలు, నృత్యం, గాన ప్రదర్శనములు జరిగాయి. కార్యదర్శి అభినందనలతో కార్యక్రమం ముగిసింది.

## ఆహారోద్యోగుల సభకు హైదరాబాదు ప్రతినిధులు

హైదరాబాదు, నవంబరు 14: ఢిల్లీలో ఈ నెల 22, 23 తేదీలలో జరుగనున్న ఆహారోద్యోగుల మహాసభకు హైదరాబాదు ప్రభుత్వం తరపున వల్లయి కమిషనరు పి. వి. సుబ్బరావుగారున్నూ, ఆహారశాఖ కార్యదర్శి జహీర్ అహ్మద్ గారున్నూ హాజరు కాబోతున్నారు.

## చాప్‌మన్

సికిందరాబాదు, నవంబరు 15: భారతి వైమానికదళ సర్వసేనాని సర్ రోలాండ్ చాప్‌మన్ ఒక ప్రత్యేక విమానంలో నేటి మధ్యాహ్నం ఇక్కడికివచ్చారు. ఆయన గౌరవార్థం బీగంపేట విమానాశ్రయంవద్ద సైనిక విన్యాసవందనం ఇవ్వబడింది.

## హైద్రాబాదుకుచైనా సంస్కృతి రాయబారవర్గం రాక

సికింద్రాబాదు, నవంబరు 16: చైనా సంస్కృతి రాయబారవర్గం వారు విమానంలో ఇవాళ మధ్యాహ్నం హైదరాబాదుకు వచ్చారు. విమానాశ్రయంవద్ద ముఖ్య మంత్రి వల్లోడీగారూ, తిరిదిర మంత్రులూ, ఇంకా ఇతర పురప్రెద్దలూ ప్రతినిధులకు ఉచితరీతిని స్వాగతమిచ్చి ఆదరించారు. ఇక్కడి ఉన్నంతి కాలమూ వారు ప్రభుత్వం ప్రతినిధులుగా ఉంటారు. 19 తేదీ నాడు వారు ఆజంతా ఎల్లోరాలకు వెళ్లుతారు.

## బిరుద స్వీకరణ

హైదరాబాదు, నవంబరు 17:— ఇవాళ ఉదయం 'లాండ్ స్కేప్ గార్డెన్సు'లో జరిగిన ప్రత్యేక హ్మాతి కోత్సవ సమావేశంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు ఆదరంతో ఇచ్చిన 'డాక్టర్ ఆఫ్‌లాస్' బిరుదాన్ని సాదరంగా స్వీకరిస్తూ, నవచైనాలో విజ్ఞానశాస్త్రాన్ని, వైజ్ఞానికులనూ చిన్న చూపు చూస్తున్నారనుకోకూడదు. చాలా పూర్వకాలం నుంచి చైనాలోని రాయబారవర్గ నాయకుడైనట్టి టింగ్ సిలీక్ ఉద్ఘాటించారు.

## విద్యార్థుల చదువు సంధ్యల్లో తల్లిదండ్రుల బాధ్యతలు

గద్వాల, నవంబరు 12: 10-వ తేదీ సాయంత్రం స్థానికప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి సంఘములు సంఘ సమావేశం గద్వాల తాశీల్దారు అబుల్ బియాబానీ గారి అధ్యక్షతిను జరిగింది. గొట్టిముక్కల కృష్ణమూర్తి, కె. వంకటరెడ్డిగార్లు ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూరిరెడ్డి, రామారావు గారలు విద్యార్థుల విజ్ఞానాభివృద్ధి విషయంలో తల్లి దండ్రుల బాధ్యతలను వివరించి సహకరించ అభ్యర్థించారు.

## గాంధీ టోపీపై దాడి

సూర్యాపేట, నవంబరు 8: స్థానిక మున్సిఫ్ కోర్టులో మేజిస్ట్రేటుగారు, ఒక పిడుగును, గాంధీటోపీ పెట్టుకొన్న కారణంగా, అనేకమార్లు తీసివేయమని ఆ ప్లీడరుపై ఒత్తిడిచేయ సాగారట. అంతేకాక పరోక్షంగా, కోర్టు వ్యవహారాలలో, ఆ ప్లీడరును ఒత్తిడి చేస్తున్నందునను, న్యాయవాదవర్గం మేజిస్ట్రేటు విధానాన్ని నిరసిస్తూ "గాంధీటోపీపై దాడిచేయుట అక్రమమని, తీర్మానం గావించి, హైకోర్టుకు పంపివట్లుగా తెలుస్తున్నది. స్వ. వి.

## పరారీ నేరస్థుని పట్టివేత

హైదరాబాదు, నవంబరు 15: నాందేడు జిల్లాలో జరిగిన ఒక నిక్కుయువకుని హత్య సందర్భంగా పంజాబు పాతి నేరస్థులో పేరుగాంచిన గుర్దీప్ సింగ్ అనే అతనిని హైదరాబాదు పోలీసులు కర్నూల్ (పంజాబు)లో అరెస్టు చేశారు.

## నల్లమందు అక్రమవర్తకం

### ముగ్గురి అరెస్టు

హైదరాబాదు, నవంబరు 15: నల్లమందు అక్రమ వర్తకం చేస్తున్నారన్న ఆరోపణపై నిన్న తెదినం హైదరాబాదు జిల్లా పోలీసులు వసీల్ మహమద్ భూపాల్ వాస్తవ్యుడైన శింభు ప్రసాద్, అల్కగారు వాస్తవ్యుడైన ఇలాహుభక్షి అనే ముగ్గురినీ అరెస్టు చేశారు. వారివద్ద 9 పౌనుల నల్లమందు పట్టుపడింది. దానితోపాటుగా 303 రైఫిల్ తూటాలు 25 కోటాలు కూడ దొరకాయి.

హైదరాబాదు స్పెషల్ మేజిస్ట్రేటు పి. వరసింహారావుగారు అక్రమంగా 16 పౌనుల నల్లమందు ఉంచుకొన్న నేరానికి వెదిలా(జబ్బల్పూరు) కాజీహుద్దూత్ (భోపాల్) అనే యిద్దరికి చెరో 500 రూ. ల జరిమానా విధించారు.

---

## సెంట్రల్ స్టేషన్‌లో పోలీసు స్టేషన్ మార్పు

మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో ఉన్న పోలీసు స్టేషన్‌ను తూర్పు నుంచి పడమరకు యివాళ మార్చారు. ఇంతవరకు యీ స్టేషన్ ఉన్న భవనాన్ని పడగొట్టి కొత్తగ ఆసుపత్రి అనుటకు గా కట్టిస్తారట. సార్ట్ లీచ్‌లో ఉన్న రైల్వే డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు ఆఫీసు గూడా యినట మార్చబడుతోంది.

శ్రీ వి. పాన్నప్పస్వామి యం. యల్. ఎ. కాంగ్రెసునుండి రాజీనామా ఇచ్చారు.

## చ